بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7 సంచిక : 36

వార్షిక చందా 600/-రూ॥

08 సెప్టెంబర్ 2022 క్రీ, శ. 11 సఫర్ 1444 హి,ఖ. 08 తబూక్ 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ عَمِلُوا السَّیِّاٰتِ ثُمَّ تَابُوۡا مِنۡۢ بَعۡدِہَا وَاٰمَنُوۡۤا ۫ اِنَّ رَبَّکَ مِنۡۢ بَعۡدِہَا لَغَفُوۡرٌ رَّحِیۡمٌ ○

**అనువాదం:** దుష్కార్యములు చేసి, తరువాత పశ్చత్తప్తులై క్షమాపణ గోరి, విశ్వాసమును అవలంభించిన వారికి నీ ప్రభువు దీని తరువాత కూడ సర్వ ప్రదాత, పరమ కారుణ్య మూర్తి. **(ఆరాఫ్: 154).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**నిజానికి చూసినచో ఎవరైతే పూర్తి స్థాయి పవిత్రతను అలవర్చుకొని, ఆ పవిత్రతతో పాపముల వలన తన మనస్సును ఆవహించిన అంధాకారములు మరియు త్రుప్పులను కడుక్కొని, దానిని ప్రకాశింప జేసుకొనునో వారే పరిశుద్ధులుగా పిలువబడుదురు.**

చూడండి! మానవుడు ఎంత మెరకు పరివర్తనం చెందుతుంటాడో అంతే మెరకు అతడు పరిశుద్ధుల పరిధిలోకి చేరుతుంటాడు. పరిశుద్ధుల పరిధిలోకి చేరనంత వరకు పవిత్ర ఖుర్ఆన్ వాస్తవ బోధనల ద్వారాలు తెరుచుకోవు. ప్రజలు పరిశుద్ధులను అర్థం చేసుకోవడంలో పొరబడుచున్నారు. పైగా తమకు తాముగా ఏదో ఒకటి ఊహించుకుంటున్నారు. నిజానికి చూసినచో ఎవరైతే పూర్తి స్థాయి పవిత్రతను అలవర్చుకొని, ఆ పవిత్రతతో పాపముల వలన తన మనస్సును ఆవహించిన అంధాకారములు మరియు త్రుప్పులను కడుక్కొని, దానిని ప్రకాశింప జేసుకొనునో వారే పరిశుద్ధులుగా పిలువబడుదురు. అప్పుడు షైతాన్ యొక్క ఆధిపత్యం అంతమొంది అల్లాహ్ తాలా యొక్క అధిష్ఠానం అతని మనస్సులో స్థిరపడిపోవును. ఫలితముగా వారు పరిశుద్ధాత్మ నుండి శక్తిని, మరియు అల్లాహ్ తాలా నుండి అనుగ్రహాలను పొందుతుంటారు. కావున మీలో ఎవరైతే తమను తాము పవిత్రీకరించుకుంటారో వారే పరిశుద్ధులు అని నేను మీకు శుభవార్తను అందిస్తున్నాను. మానవుడు ఒకవేళ దేవుని వైపు అడుగులు వేసినచో అల్లాహ్ అనుగ్రహం పరుగెత్తుకుంటూ వచ్చి అతడికి చేయూతనిచ్చును. మరొక స్వచ్ఛమైన విషయాన్ని నేను మీకు తెల్పుచున్నాను. అతి తెలివి ప్రదర్శనలతో ఖుర్ఆన్ బోధనలను గ్రహించలేము. ఖుర్ఆన్ బోధనలను గ్రహించడానికి మెదడుకున్న సామర్థ్యం, మేథస్సుకున్న చురుకుదనాలు మాత్రమే సరిపోవు. అసలైన మార్గం నిష్కాపరత. నిష్కాపరులకు దేవుడే గురువుగా మారుతాడు......ఈ కారణం చేతనే మన ప్రియతమ ప్రవక్తను నిరక్షరాస్యతతో అవతరింపజేయడం జరిగింది. కావున వారు (స) ఏ పాఠశాలకు వెళ్ళకున్నను, ఎవరిని ఉపాధ్యాయుడిగా నియమించుకోకున్నను ప్రపంచంలోని గొప్ప గొప్ప మేధావులు, విజ్ఞానులు ఆశ్చర్యపోవునట్లుగా వారు (స) విజ్ఞానపు ఆంతర్యాలను, విశిష్టతలను బోధించారు. ఖుర్ఆన్ వంటి పవిత్రమైన, సంపూర్ణమైన గ్రంథం వారి పెదాల నుండి జాలు వారింది. ఆ గ్రంథపు స్పష్టత, అనర్గళత మొత్తం అరబ్ జాతినే మూగవారిని చేసింది. ఏ మార్గం ద్వార ఆట హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విజ్ఞాన మైదానంలో అందరి కంటే ఆధిక్యతను సాధించారు?. అది కేవలం నిష్కాపరత వలనే. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితం పావనమైనది, పరిశుద్ధమైనదని తెల్పుటకు విద్యా మైదానంలోనే ప్రపంచాన్ని ఆశ్చర్య చకితులను చేయునట్టి పవిత్ర ఖుర్ఆన్ను తీసుకరావడంను మించి మరేదైన ఆధారం ఉంటుదా?.

ఖుర్ఆన్ బోధనలకు లేదా ఆకాశ విజ్ఞానానికి ప్రాపంచిక పరమైన తెలివి తేటలు గాకుండా నిష్కాపరతయే ముఖ్యమనడానికి హుజూర్ (స) గారి నిరక్ష్య రాస్యతయే ఒక ఆదర్శం, ఒక ఆధారం.

ఇక్కడ కుల్లి షైయిన్ అనగా ఆధ్యాత్మిక ప్రగతికి దోహదపడునట్టి సామాగ్రి మాత్రమే. ఒక వేళ ఎవరైన కొన్ని సమస్యలకు పరిష్కారం హదీసులలో లభించునని ఎవరైన పలికినచో అందుకు సమాధానమేమనగా వాటికి సంబంధించిన విధానాలన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లోనే పేర్కొనబడ్డాయి.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్నహల్ అధ్యాయపు 93వ సూక్తి వలా తకూను కల్లతి నఖజత్ ఘజలహా మిమ్ బఅది ఖువ్వతిన్ అన్కాసన్ తత్తఖిజూన అయిమానకుం దఖలన్ బయినకుం అన్ తకూన ఉమ్మతున్ హియ అర్బా మిన్ ఉమ్మతిన్ ఇన్నమా యబ్లూకు ముల్లాహు బిహీ వల యుబయ్యి నన్న లకుం యౌమల్ ఖియామతి మా కుంతుం ఫిహీ తఖ్తలిఫూన్‌ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ఈ సూక్తిలో పేర్కొనబడిన పదాల ద్వారా తెలియునదేమనగా ఇందులో అన్య జాతుల వారితో ఒప్పందం చేసుకున్న ప్రస్తావన గలదు. ఈ అంశంను దృష్టిలో పెట్టికొని దీనిని ఒక భవిష్యవాణి పరమైన అంశంగా చెప్పుకోవచ్చును. అనగా లా తకూను నుండి ఒక నూతన ప్రస్తావన ప్రారంభమవుతుందని గ్రహించాలి. అప్పుడు దీని అర్థమేమనగా, ఏ విధముగానైతే మనం అల్లాహ్ తాలాతో మరియు మన మధ్యలో చేసుకున్న వాగ్దానాలను నెరవేర్చడం తప్పనిసరియో అదే విధముగా ఇతర జాతులతో చేయునట్టి వాగ్దానాలను కూడ తప్పకుండా నెరవేర్చాలి. ఆయా ఒప్పందాలను ఎల్లప్పుడు దృష్టి యందుంచు కొనుము. లేనిచో ప్రపంచ శాంతి నాశనమగును. ఈ క్రమంలోనే దఖలన్ అనే పదం కూడ ఈ అంశాన్నే తెలియజేస్తుంది. అదే విధముగా కల్లతీ నఖజత్ ఘజలహా మిమ్ బఅది ఖువ్వతిన్ ద్వారా కూడ ఈ విషయమే బహిర్గతమవుతుంది. అనగా శాంతిని నెలకొల్పిన తరువాత అల్లరులు సృష్టించి అశాంతిని ఏర్పర్చకూడదు.

ఈ కోణంలో చూసినచో ఈ సూక్తికి మూడు అర్థాలు వెలువడును.

(1) కేవలం మీకు ఎదుర్కొనే శక్తి లేదనే కారణంతో మీ కంటే బలమైన ఇతర జాతులతో మీరు సంధి కుదుర్చుకోవడం, సంధి కుదిరిన తరువాత వారు మిమ్ములను విస్మరించిన తరుణంలో మీరు రహస్యముగా ఏర్పాట్లు చేసుకొని ఒకరోజు అకస్మత్తుగా ఆయా జాతులపై దాడిచేసి వారిని నాశనం చేయాలనుకోవడం ఏ మాత్రం సరికాదు. ప్రపంచపు రాజకీయనాయకులు ఎల్లప్పుడు ఇలాంటి వికృతాలకు పాల్పడుతూనే ఉంటారు. కాని ఇస్లాం ధర్మపు పునాది న్యాయ బద్ధత, ఉపకార దృక్పథం, పొరుగువారికి సహకరించడంపై ఉన్నందున ఎదుటివారు ఇస్లాం ధర్మ బద్ధశత్రువులైనను వారి పట్ల ఇలా వ్యవహరించకూడదని నివారిస్తుంది. అయిష్టతను చూపుతుంది.

(2) రెండవ అర్థమేమనగా, ఒక బలహీన జాతితో ఒప్పందం చేసుకొంటున్నప్పుడు మనస్సులో వారి ప్రదేశాన్ని ఆధీపర్చు కోవాలనే దురుద్దేశాన్ని కల్గియుండి బయటికి మాత్రం సహాయం అనే ముసుగుతో ఒప్పందం చేసుకోకూడదని నిలువరిస్తుంది. నేడు యురోపియన్ జాతులు ఇలాగే వ్యవహరిస్తున్నాయి.

(3) మూడవ అర్థమేమనగా, ఒప్పందం చేసుకునే జాతిని బలహీన పర్చాలనే దురుద్దేశంతో కూడ ఒప్పందాలు చేసుకోవడం ఏ మాత్రం సరికాదు. కావున ఒప్పందం చేసుకునే జాతితో పూర్తి పారదర్శకతతో వ్యవహరించవలెను.

(తదుపరి సంచికలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2085) హజ్రత్ సమ్రా బిన్ జందబ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు. ఈ రోజు రాత్రి నేను ఇద్దరు వ్యక్తులను కలలో చూశాను. వారు నా వద్దకు వచ్చి, నన్ను ఒక పవిత్రమైన నగరానికి తీసుకవెళ్ళారు. మేము వెళ్ళుచుండగా మధ్యలో ఒక రక్తపు నది వచ్చింది. ఆ నది ఒడ్డున ఒక వ్యక్తి నిలబడి ఉన్నాడు. అతని ముందు కొన్ని రాళ్ళున్నాయి. మరొక వ్యక్తి నది మధ్యలో ఉన్నాడు. అతడు నదిలో నుండి ఒడ్డుకు వస్తుండగా నది ఒడ్డున నిలబడిన వ్యక్తి అతని ముఖముపై రాళ్ళు విసురుతున్నాడు. అతడు మరల నది మధ్యలోకే వెళ్ళాడు. ఆ వ్యక్తి బయటికి రావడానికి ఎప్పుడు ప్రయత్నించిన కూడ ఒడ్డున ఉన్న వ్యక్తి అతని ముఖముపై రాళ్ళు విసిరేవాడు. ఫలితముగా అతడు మరల మధ్యలోకి వెళ్ళేవాడు. ఆ దృశ్యాన్ని చూసి ఇలా ఎందుకు జరుగుతుంది? అని నేను అడిగాను. అందుకు నా వెంటఉన్న వ్యక్తి నది మధ్యలో ఉన్నది వడ్డీవ్యాపారి అని సమాధానం ఇచ్చాడు.

(2092) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక దర్జీరాలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విందుకు ఆహ్వానించింది. హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. నేను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఆ విందుకు వెళ్ళాను. ఆమే రొట్టెలు మరియు సొరకాయ, మాంసంలను కలిపి షోరవాగా వండిన వంటతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విందు నిచ్చారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూస్తున్నాను. హుజూర్ (స) పళ్ళెములో ముందుగా సొరకాయ ముక్కలతో భోజనంను ప్రారంభించారు. (హజ్రత్ అనస్ రజి ) ఇలా తెలిపారు: ఆ రోజు నుండి నేను కూడ సొరకాయ కూరను ఇష్టపడుతూ వచ్చాను. (బుఖారి కితాబుల్ బుయూఅ సంపుటి4, ప్రమరణ 2008).

**ఈ సంచికలోని అంశాలు:**

1⇔ జుమా ప్రసంగం 15 జులై 2022 ............ 2వ పేజిలో.

2 ⇔ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విద్యా నిధులలో కొన్ని సూచనలు వారి వచనాల ఆధారముగా .........8వ పేజిలో.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ముసల్మానులు మరియు ధర్మభ్రష్టులు, తిరుగుబాటు దారుల మధ్య కొనసాగుతున్న యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో హజ్రత్ ముహాజిర్ రజి మరియు హజ్రత్ ఇక్రమా రజిలు కిందా మరియు హజర్ మౌత్ ప్రాంతాలలో ధర్మభ్రష్టులకు వ్యతిరేకముగా చేపట్టిన కార్యకలాపాలలో మరి కొన్ని వివరాలను మీ ముందు ప్రస్తావించెదను.

కిందా తెగకు చెందిన ధర్మభ్రష్టులతో చేపట్టిన యుద్ధములను గూర్చి తారీఖే తిబ్రి లో ఈ విధముగా పేర్కొనబడి యున్నది. ధర్మభ్రష్టత్వంను అవలంభించ డానికి ముందు కిందా మరియు హజర్ మౌత్ ప్రాంతాలు ఇస్లాంతో నిండి యుండేవి.

మొత్తానికి యుద్ధం జరిగింది. ఏ ఏ యుద్ధాలు జరిగాయి? వాటి పేర్లు ఏమిటి? వాటి విజయ గాధలను తరువాత ప్రస్తావించెదను. ఈరానీయులకు వ్యతిరేకముగా ముసల్మానులు ఇరాక్ ప్రాంతంలో చేసిన యుద్ధాలలో అల్లాహ్ తాలా ముసల్మానులకు హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో విజయాలను అనుగ్రహించాడు. వాటిని గూర్చి తరువాత ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 15 జులై 2022, (15 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ముసల్మానులు మరియు ధర్మభ్రష్టులు, తిరుగుబాటు దారుల మధ్య కొనసాగుతున్న యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలో హజ్రత్ ముహాజిర్ రజి మరియు హజ్రత్ ఇక్రమా రజిలు కిందా మరియు హజర్ మౌత్ ప్రాంతాలలో ధర్మభ్రష్టులకు వ్యతిరేకముగా చేపట్టిన కార్యకలాపాలలో మరి కొన్ని వివరాలను మీ ముందు ప్రస్తావించెదను. సనఅ ప్రాంతంలో హజ్రత్ ముహాజిర్ రజికు ఆధీకృత మరియు పట్టు లభించిన తరువాత వారు రజి తమ కార్యకలాపాలన్నింటిని ఒక లేఖలో వివరిస్తూ హజ్రత్ అబూబకర్ రజికు తెలియపరిచారు. ఆపై సమాధానం కోసం ఎదురు చూడసాగారు. ఆ సమయంలోనే ముఆజ్ బిన్ జబల్ రజి మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నుండి జకాత్ సేకరులుగా కొనసాగుతూ వచ్చిన యమన్ ఉమ్మాలులు మదీనాకు రావడానికి అనుమతిని కోరుచూ హజ్రత్ అబూబకర్ రజికు లేఖలు వ్రాసారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ముఆజ్ బిన్ జబల్ రజి మరియు వారి ఇతర ఉమ్మాలులకు మీరు కోరుకున్నచో యమన్‌లో ఉండవచ్చును లేదా మదీనాకు తిరిగి రావచ్చును, ఒకవేళ మీరు తిరిగి వస్తున్నచో మీకు బదులుగా మరొకరిని ఉమ్మాలులగా నియమించి రాగలరు అని అనుమతిని ఇచ్చారు. అనుమతి లభించడంతో ఉమ్మాలులు అందరు మదీనాకు తిరిగి వచ్చారు. అదే విధముగా హజ్రత్ ముహాజిర్ రజికు హజ్రత్ ఇక్రమాను కలువుము ఆ తరువాత ఇద్దరు కలిసి హజర్‌మౌత్‌కు చేరుకొని అక్కడ ఉన్నటువంటి జియాద్ బిన్ లబీద్‌కు సహకరించండి, వారిని వారి అధికారంలోనే కొనసాగిస్తూ మీతోపాటు కలిసి మక్కా మరియు యమన్‌ల గల మధ్య ప్రాంతాలలో యుద్ధం చేయుసైనికులకు మదీనాకు తిరిగి వచ్చుటకు అనుమతించండి అని ఆదేశించారు. ఒకవేళ సైనికులు తిరిగి రావలనుకున్నచో రావచ్చును. లేనిచో వారే స్వయముగా యుద్ధంలో పాల్గొనుటకు ప్రాధాన్యత నిస్తున్నట్లుగా అంగీకరించ వలెనని కూడ ఆదేశించారు. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహార శైలి. డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, పుట 305 అల్ ఫుర్ఖాన్ (ట్రస్ట్ ఖాన్ ఘడ్) అనగా స్వయముగా ప్రజలే మేము జిహాద్ చేస్తాము అని పట్టుబట్టినచో వారు జిహాద్ చేయవచ్చును.

ఇక్రమా కు హజ్రత్ అబూబకర్ రజి లేఖ అందినది. అందులో సనఅ నుండి వస్తున్నటు వంటి ముహాజిర్ బిన్ ఉమయ్యను కలువమని, ఆ తరువాత ఇద్దరు కలిసి కిందా తెగవారితో యుద్ధం చేయమని గలదు. ఈ లేఖ అందిన వెంటనే ఇక్రమా మహ్‌రహ్ నుండి బయలుదేరి అబ్యైన్ ప్రాంతంలో స్థావరాలను ఏర్పాటు చేసుకొని ముహాజిర్ బిన్ ఉమయ్య రజికోసం ఎదురు చూస్తున్నారు. అబ్యైన్ కూడ యమన్ దేశపు ఒక నగరం పేరు.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహార శైలి, డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, పుట 305, అల్ ఫుర్ఖాన్ (ట్రస్ట్ ఖాన్ ఘడ్)

కిందా తెగకు చెందిన ధర్మభ్రష్టులతో చేపట్టిన యుద్ధములను గూర్చి తారీఖే తిబ్రి లో ఈ విధముగా పేర్కొనబడి యున్నది. ధర్మభ్రష్టత్వంను అవలంభించ డానికి ముందు కిందా మరియు హజర్ మౌత్ ప్రాంతాలు ఇస్లాంతో నిండి యుండేవి. వారి నుండి జకాత్ వసూలు చేయు ప్రక్రియను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. హజర్ మౌత్‌కు చెందిన కొందరి జకాత్‌ను కిందాలో జమా చేయండి. కిందా వాసుల నుండి వసూలు చేసిన జకాత్‌ను హజర్ మౌత్‌లో జమా చేయండి. అనగా ఆ జకాత్‌ను అక్కడికి పంపించాలి. ఒకరి జకాత్‌ను మరొకరిపై ఖర్చు చేసుకోవాలి. అదే విధముగా హజర్ మౌత్‌కు చెందిన కొంత జకాత్‌ను సకూన్‌లో జమా చేయండి. సకూన్ నుండి వసూలు చేసిన జకాత్‌ను హజర్‌మౌత్‌లో జమా చేయండి అని సూచించారు. అందుకు కిందా ప్రజలలో కొందరు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మా వద్ద ఒంటెలు లేవు కావున ఒకవేళ మీరు సరైనదిగా భావించినచో వారి జకాత్‌ను మా వద్దకు చేరవేయుమని ఆదేశించండి అని విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని దృష్టియందుంచుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో అనగా హజర్ మౌత్ ప్రజలతో ఒకవేళ మీలో ఎవరైన చేరవేయడానికి సిద్ధముగా ఉన్నచో వారి ద్వారా చేరవేసే ఏర్పాటు చేయండి అని ఆదేశించారు. అందుకు వారు కూడ సుముఖతను చూపుతూ ఒకవేళ వారి వద్ద ఒంటెలు లేనిచో మేము వారికి చేరవేయుటకు ప్రయత్నిస్తాము అని అన్నారు. కొంత కాలానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. జకాత్ వసూలు చేయు సమయం రాగానే జియాద్ రజి ప్రజలను తమ వద్దకు పిలిపించుకున్నారు. ప్రజలు వారి వద్ద ఏకమయ్యారు. బనూ వలీఅ అనగా కిందా ప్రజలు వారితో ఇలా అన్నారు. మీరు జకాత్ ధనమును మా వద్దకు చేర్చుతాము అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మీరు వాగ్దానం చేశారు కావున మీరు మా వద్దకు చేరవేయండి అని అన్నారు. అందుకు వారు మీ బంధువుల వద్ద ఒంటెలు ఇతర జంతువులు ఉన్నాయి కదా? మీరు వాటిని తీసుకొని వచ్చి మీ జకాత్ సంపదను మీరు తీసుకపోండి అని అన్నారు. వారు స్వయముగా చేరవేయడానికి నిరాకరించారు. కాని కిందా ప్రజలు మాత్రం చేరవేయండి అని పట్టుబట్టి కూర్చున్నారు. ఆ తరువాత వారు తమ తమ ఇళ్ళకు వెళ్ళిపోయారు. వారి వ్యవహారం అనుమానస్పదముగానే ఉన్నది. ఒకరు అడుగు ముందుకు వేసేవారు. మరొకరు వారిని వెనుకకు త్రోసేవారు. జియాద్ రజి ముహాజిర్ రజి కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు గాని ఆయా ప్రజలకు వ్యతిరేకముగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అనగా వారు జకాత్ చెల్లించడాన్ని నిరాకరించారు. హజ్రత్ ముహాజిర్ రజి చేరుకునేంత వరకు వారికి వ్యతిరేకముగా ఎలాంటి చర్యను తీసుకోలేదు. హజ్రత్ అబూబకర్ రజి ముహాజిర్ మరియు హజ్రత్ ఇక్రమా రజికు ఇరువురు కలిసి హజర్ మౌత్‌కు చేరుకోండి, అక్కడ జియాద్‌కు సహకరించండి, అదే విధముగా మక్కా నుండి యమన్ మధ్యలో గల నగరాలలో మీకు తోడుగా ఉన్నటు వంటి ప్రజలలో ఎవరైన తిరిగి వస్తామని అనుమతిని కోరినచో వారికి అనుమతిని ఇవ్వండి, ఎవరైన తమ సంతోషంతో

జిహాద్ చేస్తామని విన్నవించుకున్నచో వారికి అనుమతినివ్వండి, మరియు ఉబైదహ్ బిన్ సఅద్‌ను జియాద్ రజికు సహకరించుటకు పంపండి అని లేఖలు పంపారు. కావున హజ్రత్ ముహాజిర్ రజి ఆయా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకున్నారు. వారు సనఅ నుండి హజర్ మౌత్‌కు చేరుకోవాలనే ఉద్దేశంతో బయలు దేరినారు. మరోవైపు ఇక్రమా కూడ అబైన్ నుండి హజర్ మౌత్‌కు చేరుకోవడానికి బయలు దేరినారు. మఆరిబ్ ప్రాంతంలో ఇరువురు కలుసుకున్నారు. వారు ఇరువురు సుహైద్ ఎడారి ప్రాంతాన్ని దాటి హజర్ మౌత్‌కు చేరుకున్నారు. కిందా ప్రజలు హజ్రత్ జియాద్ రజి పట్ల కోపంతో తిరిగి వెళ్ళిపోయారు. అందువలన బనూ అమర్ తెగ వారి నుండి జకాత్ వసూలు చేయు బాధ్యతను హజ్రత్ జియాద్ రజి తీసుకున్నారు. ఈ క్రమంలో కిందాకు చెందిన ఒక యువకుడు తన సోదరుడి ఒంటెను పొరపాటు హజ్రత్ జియాద్ రజికు జకాత్ క్రింద అప్పగించాడు. హజ్రత్ జియాద్ రజి దానిపై నిప్పుతో జకాత్ జంతువుగా ఒక గుర్తును వేశారు. అనగా ఇది బైతుల్ మాల్‌కు చెందినది, జకాత్‌కు చెందినది అని అర్థం. కాని తరువాత ఆ యువకుడు వచ్చి పొరపాటు జరిగింది. మీరు నాకు ఆ ఒంటెను తిరిగి ఇచ్చేండి , దానికి బదులుగా వేరొక ఒంటెను అప్పగిస్తాను అని అన్నాడు. అందుకు హజ్రత్ జియాద్ రజి ఇతడు జకాత్ చెల్లించకుండా తప్పించుకుంటున్నాడని భావించి దానిని తిరిగి ఇవ్వకుండా వారు రజి తిరస్కరించారు. ఈ కారణం చేత అతడు అనగా ఆ ఒంటెను జకాత్‌గా చెల్లించిన వ్యక్తి తన తెగవారిని మరియు అబూ సుమైత్ తెగవారిని తనకు సహాయం కొరకు పిలుచుకున్నాడు. అబూ సుమైత వారు హజ్రత్ జియాద్ రజితో ఒంటెను మార్చమని అడుగగా అందుకు హజ్రత్ జియాద్ రజితన అభిప్రాయానికే కట్టుబడి ఉన్నాడు. ఈ కారణంగా అబూ సుమైత్ వారికి కోపం వచ్చింది. అతడు బలవంతంగా ఆ ఒంటె కట్లను విప్పాడు. ఆ చర్యకు బదులుగా హజ్రత్ జియాద్ రజి సేవకులు అబూ సుమైత్ మరియు అతని మిత్రులను బంధించారు. ఆ ఒంటెను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇప్పుడు వారు కూడ మరొక తెగల వారిని తమకు సహాయం అందించండి అని పిలుచుకున్నారు. ఈ క్రమంలో బనూ ముఆవియా వారు అబూ సుమైత్‌కు సహకరించుటకు వచ్చారు. బనూ ముఆవియా వారు బనూ హారిస్ బిన్ ముఆవియా, బనూ అమర్ బిన్ ముఆవియా, కింద తెగలకు చెందిన ఉపశాఖల వారు. వారు హజ్రత్ జియాద్ రజితో తమ మిత్రులను విడుదల చేయమని కోరినారు. కాని హజ్రత్ జియాద్ రజి వారందరు తిరిగివెళ్ళిపోయేంత వరకు ఖైదీలను వదిలి పెట్టను అని సమాధానం ఇచ్చారు. మీరు వెళ్ళిపోండి ఆ తరువాత నేను చూసుకుంటాను అని వారు రజి అన్నారు. అయినా కూడ వారు అక్కడి నుండి వెళ్ళిపోనందున హజ్రత్ జియాద్ రజి వారిపై దాడి చేసి వారిలో అనేకులను హతమార్చారు. కొంత మంది పారిపోయారు. హజ్రత్ జియాద్ రజి తిరిగి వచ్చి వారి ఖైదీలను కూడ వదిలి పెట్టారు. కాని వారు తిరిగి వెళ్ళి యుద్ధం కోసం ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ క్రమంలో బనూ అమర్, బనూ హారిస్, బనూ అష్అస్‌బిన్ ఖైస్, సమ్త బిన్ అస్వద్ తెగలవారు తమ తమ సైనిక స్థావరాలకు వెళ్ళిపోయారు. వారు జకాత్ చెల్లించుటను నిరాకరించారు. ధర్మభ్రష్టత్వంను ఎంచుకున్నారు. ఈ కారణం చేత హజ్రత్ జియాద్ రజి కూడ సైన్యాన్ని సిద్ధం చేసి బనూ అమర్ వారిపై దాడి చేశారు. ప్రత్యర్థులలో అనేక మంది హతులయ్యారు, మరికొందరు పారిపోయారు. చాలా పెద్ద సంఖ్యలో హజ్రత్ జియాద్ రజి శత్రువులను ఖైదీ చేసి వారిని మదీనాకు పంపారు. మార్గ మధ్యలో అష్ అస్ మరియు బనూ హారిస్ తెగలకు చెందిన వారు ముసల్మానులపై దాడి చేసి తమ వారిని విడిపించుకున్నారు. ఈ ఘటన తరువాత చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అనేక తెగవారు వారితో కలిసిపోయారు. వారుకూడ ధర్మభ్రష్టతను అవలంభించారు. ఈ పరిస్థితులను చూసి హజ్రత్ జియాద్ రజిహజ్రత్ ముహాజిర్ రజిను సహాయం చేయమని లేఖ వ్రాసారు. హజ్రత్ ముహాజిర్ రజి హజ్రత్ ఇక్రమా రజిను తమ ఉప అధికారిగా నియమించి, వారు స్వయముగా తమ సైనికులతో కలిసి కిందా ప్రజలపై యుద్ధాన్ని ప్రకటించారు. కిందా ప్రజలు పారిపోయి నుజైర్ పేరు గల ఒక కోటలో తల దాచుకున్నారు. ఈ కోట కూడ హజర్ మౌత్‌కు సమీపంలో ఉన్నటు వంటి యమన్ దేశానికి చెందిన కోటయే. ఈ కోటకు మూడు దారులున్నాయి. ఒక మార్గంలో హజ్రత్ జియాద్ ఉన్నారు. రెండవ మార్గంలో హజ్రత్ ముహాజిర్ రజి ఉన్నారు. మూడవ మార్గం కిందా ప్రజల ఆధీనంలోనే ఉన్నది. కాని హజ్రత్ ఇక్రమా రజి అక్కడికి చేరుకొని ఆ మార్గాన్ని కూడ ఆధీనంలోకి తీసుకున్నారు.

హజ్రత్ జియాద్ రజి మరియు హజ్రత్ ముహాజిర్ రజిల సైన్యం ముహాజిర్‌లు మరియు అన్సార్‌లు, ఇతర తెగలవారందరితో కలిపి సుమారు 5000 వరకు ఉంటుంది. నుజైర్ కోటలో తల దాచుకున్న కిందా ప్రజలకు ముసల్మానులకు నలువైపుల నుండి సహాయం అందుతుందని తెలుసుకొని చాలా భయకంపితులైనారు. ఈ కారణం చేతనే వారి నాయకుడు అష్అస్ వెంటనే హజ్రత్ ఇక్రమా రజి వద్దకు చేరుకొని అభయాన్ని కోరినాడు. హజ్రత్ ఇక్రమా రజి అష్అస్‌ను హజ్రత్ ముహాజిర్ రజి వద్దకు తీసుకవెళ్ళారు. అక్కడ అష్అస్ తన కోసం మరియు తన 9 మంది మిత్రుల కోసం కోట ద్వారాలు ముసల్మానుల కొరకు తెరుస్తామనే ఒప్పందంతో అభయాన్ని పొందారు. హజ్రత్ ముహాజిర్ రజి ఈ షరతును అంగీకరించారు. అష్అస్ తన మిత్రులైన 9 మంది పేర్లు వ్రాయించే క్రమంలో భయం వలన, మరియు తొందరపాటు వలన తన పేరు వ్రాయించడాన్ని మర్చిపోయాడు. ఆ ఒప్పంద పత్రాన్ని హజ్రత్ ముహాజిర్ రజి వద్దకు తీసుకవెళ్ళగా వారు రజి దానిపై ముద్ర వేశారు. ఆ తరువాత అష్అస్ తిరిగి వెళ్ళిపోయాడు. అతడు కోట ద్వారాలు తెరువగా ముసల్మానులు కోటలోకి ప్రవేశించారు. ఇరుపక్షాల వారి మధ్య భీకర యుద్ధం జరుగడం వలన 700ల మంది కిందా ప్రజలు హతులైనారు. కోటలో ఉన్నవారు కూడ వ్యతిరేకించారు, యుద్ధం చేశారు. మొత్తానికి వారి పురుషులు హతులైయ్యారు, 1000 మంది మహిళలను ఖైదీ చేశారు. ఆ తరువాత హజ్రత్ ముహాజిర్ రజి ఒప్పంద పత్రాన్ని తెప్పించారు. అందులో పేర్కొనబడిన వారందరిని క్షమించివదిలేశారు. కాని అందులో అష్అస్ పేరు లేదు. ఈ క్రమంలో హజ్రత్ ముహాజిర్ రజి అతనిని కూడ హతమార్చాలని నిశ్చయించుకున్నారు. కాని హజ్రత్ ఇక్రమా రజి విన్నపం మేరకు అతని విషయంలో హజ్రత్ అబూబకర్ రజియే తీర్మాణం చేయుదురని భావించి అతనిని కూడ ఇతర ఖైదీలతో కలిపి హజ్రత్ అబూబకర్ రజి వద్దకు పంపించారు. ముసల్మానులు విజయవార్తను మరియు ఖైదీలను తీసుకొని హజ్రత్ అబూబకర్ అజి సన్నిధికి చేరుకోగా, వారు రజి అష్అస్‌ను పిలిపించారు. ఆపై అతనితో ఇలా అన్నారు. నీవు బనూ వలీఅ వారి మాటలకు మోసపోయావు. అంతేగాని నీ మాటలకు వారు ఏ మాత్రం మోసపోయేవాళ్ళు కాదు. పైగా నీవు నాయకత్వానికి తగిన వాడవు కాదని కూడ భావించేవారు. అందుకే వారు నాశనమైపోయారు. నిన్ను కూడ నాశనం చేయాలని చూశారు అని అన్నారు. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శాపంలో కొంత భాగం మీకు పట్టుకున్నదని నీవు భయపడడం లేదా?. నిజానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కిందా తెగవారికి చెందిన నలుగురు నాయకులను శపించారు. వారు అష్అస్‌తో కలిసి ఇస్లాంను స్వీకరించారు, ఆ తరువాత ధర్మభ్రష్టత్వాన్ని ఎంచుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: నేను నీతో ఏ విధముగా వ్యవహరిస్తాను? అని నీవు ఆలోచిస్తున్నావు అని అడిగారు. అందుకు అష్అస్ మీ అభిప్రాయంను గూర్చి నాకు ఎలాంటి అంచనా లేదు అని సమాధానం ఇచ్చాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి నీకు మరణ శిక్ష విధించాలి? అని అన్నారు. అందుకు అతడు నేను నా జాతి ప్రజలలో 10 మంది ప్రాణాలను కాపాడుటకు అభయాన్ని తీసుకున్నాను. అలాంటి నేను మరణ శిక్షకు ఎలా అర్హుడిని అవుతాను అని అన్నాడు. అందుకు వారు రజి ముసల్మానులు అందుకు నీకు అవకాశాన్ని ఇచ్చారా? అని అడిగారు. అతడు అవును అని సమాధానం ఇచ్చాడు. వ్రాత పూర్వక ఒప్పందం తరువాత ముద్ర వేసినప్పుడు ఈ ప్రతిలో ఉన్న ఆయా ఒప్పందం ప్రకారమే నడుచుకోవడం జరిగింది. అంతకు ముందు నీవు కేవలం సంధి కుదుర్చుకోవడం కోసం చర్చలు జరిపావు అని అన్నారు. ఈ పదాలు వినగానే అష్అస్ తాను చనిపోతానని భయపడ్డాడు. అందుకే అతడు ఒకవేళ మీరు నా నుండి ఏదైన మంచిని ఆశించుచున్నచో ఆ ఖైదీలను విడుదల చేయండి. నా తప్పులను క్షమించండి, నా తరుపున నా ఇస్లాంను స్వీకరించండి, నాలాంటి వారితో వ్యవహరించిన విధముగానే మీరు నాతో కూడ వ్యవహరించండి. నా భార్యను నాకు తిరిగి అప్పగించండి అని వేడుకున్నాడు. మరల ఇలా లిఖించబడింది. ఈ ఘటనకు ముందు కూడ ఒకసారి అష్అస్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చాడు. ఈ క్రమంలో అతడు హజ్రత్ అబూబకర్ రజి సోదరి అయినా ఉమ్మే ఫజ్వ బిన్త్ అబుల్ ఖహఫను తనకు ఇచ్చి పెళ్ళి చేయమని కోరాడు. హజ్రత్ అబుల్ ఖాఅఫ తన కుమార్తెను అతనికి ఇచ్చి పెళ్ళి చేశారు. రెండవసారి వచ్చినప్పుడు అప్పగింతలు చేయాలని నిశ్చయించుకున్నారు. మరొక రచయిత ఉ

మ్మే ఫజ్వాను హజ్రత్ అబూబకర్ రజి కుమార్తే అని పేర్కొన్నాడు.

మొత్తానికి కొంత కాలం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. అష్అస్ ధర్మభ్రష్టతను ఎంచుకున్నాడు. అందుకే అతని భార్యను అతనికి ఇవ్వడం జరుగదని భావించాడు. అష్అస్ మరల హజ్రత్ అబూబకర్ రజితో మీరు నన్ను అల్లాహ్ ధర్మప్రచారకులలో అందరి కంటే ఉత్తముడిగా చూస్తారు అని విన్నవించుకున్నాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అతని శిక్షను రద్దుచేశాడు. ఆపై అతని ఇస్లాంను ఆమోదించారు. అతని భార్యను అతనికి అప్పగించడం జరిగింది. ఆపై ఇలా అన్నారు వెళ్ళుము! ఇకపై నుండి నీ గురించి నాకు ఎప్పుడు మంచి వార్తలే అందాలి అని ఆదేశించారు.

ఈ విధముగా హజ్రత్ అబూబకర్ రజి ఖైదీలందరిని వదిలి వేశారు. వారందరు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళిపోయారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 300–304, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 2012)(హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 240–241 బుక్ కార్నర్ షోరూం జిహలం) (జమ్హితున్నిసాబుల్ అరబ్, పుట 425, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 2007) (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి పుట 537–538, అల్ ఫుర్ఖాన్ ట్రస్ట్, ఖాన్ ఘడ్) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 109) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 5, పుట 315)(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ అమర్ బిన్ అబ్బా సంపుటి6, పుట 575–576, కథనం సంఖ్య 19675, ఆలమ్ కుతుబ్ 1998) (అత్తబ్ఖాత్ లి కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 5, పుట 8–9, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 1990)

మరొక కథనము ప్రకారం తన జాతికి చేసిన అన్యాయం వలన అష్అస్ తన జాతి వారివైపు వెళ్ళే ధైర్యం లేకపోవడంతో ఖైదీ నుండి విడుదలైన తరువాత ఉమ్మే ఫర్వాతో కలిసి మదీనాలో స్థిరనివాసంను ఏర్పర్చుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో జరిగిన ఇరాక్ మరియు సిరియా యుద్ధాలలో ఇస్లామీయ సైనికులతో కలిసి అతడు కూడ రోమన్లతో భీకర యుద్ధం చేశాడు. ఆ యుద్ధంతో క్రియాశీలతను పోషించాడు. ఫలితముగా ప్రజల మనస్సులలో అతని గౌరవం పెరిగింది. అలా అతడు కోల్పోయిన గౌరవాన్ని అతడు తిరిగి పొందినాడు. మొత్తానికి పూర్తి స్థాయిలో శాంతి భద్రతలు నెలకొలనంత వరకు, ఇస్లామీయ ప్రభుత్వ పునాదులు పటిష్టం కానంత వరకు హజ్రత్ ముహాజిర్ రజి మరియు హజ్రత్ ఇక్రమా రజిలు హజర్ మౌత్ మరియు కిందా ప్రాంతాలలోనే ఉన్నారు.

ధర్మభ్రష్టులు మరియు తిరుగుబాటు దారులతో చేసిన ఈ యుద్ధం చిట్ట చివరిది. ఈ యుద్ధం తరువాత అరబ్లో తిరుగుబాటు, అల్లరులు నామరూపాలు లేకుండా కనుమరుగైపోయింది. అరబ్లో ఉన్న తెగవారందరు ఇస్లామీయ ప్రభుత్వాన్ని ఆమోదించారు.

హజ్రత్ ముహాజిర్ రజిఈ ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి తిరుగుబాటు దారులతో, అల్లరి ముకాలతో యమన్ దేశంలో వ్యవహరించిన విధముగా చాలా కఠినముగా వ్యవహరించారు.

(హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సేన్ హైకల్ పుట 241, బుక్ కార్నర్ షోరూం జిల్హం)

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ముహాజిర్ రజిను హజర్ మౌత్ మరియు యమన్ దేశాలలో ఏ దేశంలోనైన ఉండవచ్చునని అనుమతించగా అందుకు వారు యమన్లో ఉండడానికి సుముఖతను చూపారు. అలా యమన్ దేశానికి ఇద్దరు అమీర్లు కొనసాగారు.

హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టులు మరియు తిరుగుబాటు దారులకు వ్యతిరేకముగా పోరాడిన ఆమిలీన్ (పర్యవేక్షకుల)కు ఈ విధముగా లేఖలు వ్రాసారు:

అమ్మాబాఅద్! నా దృష్టిలో అత్యుత్తమైన అంశమేమనగా, తిరుగుబాటు మరియు ధర్మభ్రష్టతలకు దూరంగా ఉన్నటు వంటి వ్యక్తులకే ఇస్లామీయ ప్రభుత్వంలో చోటు కల్పించండి. మొత్తానికి అందరు మరల ఇస్లాంను స్వీకరించారు కావున ప్రభుత్వ అధికారులలో ఎవరైన ధర్మభ్రష్టత్వంను, తిరుగుబాటును అవలంభించిన వారు ఎవరైన ఉన్నారా? లేదా? అని కూడ చూసుకోండి. మరల వారు ఇలా వ్రాసారు. మీరందరు ఇందుకు అనుగుణముగానే నడుచుకోండి. దీనినే చట్టబద్ధతగా భావించండి. సైన్యంలో ముసల్మానులలో ఎవరైన మరల చేరాలనుకున్నచో తప్పకుండా చేర్చుకోండి. కాని తిరుగుబాటు, ధర్మభ్రష్టత అవలంభించిన వారి నుండి ఏ మాత్రం సహాయంను తీసుకోకండి. (తారీఖే తిబ్రీ, సంపుటి 2, పుట 305, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

అనేక మంది రచయితలు మరియు నేటి కాలపు జీవిత చరిత్రలను వ్రాయువారు హజ్రత్ అబూబకర్ రజి గారి కాలంలో జరిగిన యుద్ధాలను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. మొత్తానికి అసత్య ప్రవక్తుత్వ ప్రకటన చేసిన వారందరితో ఈ యుద్ధాలన్ని చేశారు. ఖడ్గాల బలంతో వారిని అంతమొందిచారు. ఎందుకనగా ఇదే వారి ధర్మశాస్త్ర శిక్షాస్మృతి. కాని చరిత్రను మరియు జీవితాంశాలను ఆధ్యాయణం చేసినచో పై వాదనకు ఏ మాత్రం బలం చేకూరడం లేదు. ఖుర్ఆన్ కరీం బోధనలు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవన విధానం మరియు అహాదీస్ల దృష్ట్యా చూసినచో ఎంతో స్పష్టముగా బహిర్గతమయ్యే అంశమేమనగా, కేవలం ప్రవక్తుత్వ ప్రకటన చేసినందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి వ్యతిరేకముగా చర్యలు తీసుకున్నట్లుగాని, అసత్య ప్రవక్తలను అంతమొందించడం కోసమే హజ్రత్ అబూబకర్ రజి యుద్ధాలను చేయలేదు. వాస్తవమేమనగా, ఆ ప్రజలు తిరుగుబాటు దోరణిని కల్గియున్నందుకే ఇలా చేయవలసి వచ్చింది.

ప్రవక్తుత్వ ప్రకటన చేసిన వారితో అనుచరులు ఎందుకు యుద్ధాలు చేశారు? అనే అంశాన్ని గూర్చి తెలియజేస్తూ హజ్రత్ ముస్లేహ్మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ విధముగా తెల్పినారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తుత్వ ప్రకటన చేసిన ప్రతి ఒక్కరితో అనుచరులు యుద్ధం చేశారు అని మౌలాన మౌదూదీ పేర్కొనడం నిజానికి అనుచరుల కథనాలకు భిన్నముగా గలదు.

మౌలాన మౌదీది గారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, (అతడు ప్రాణాలతో ఉన్న కాలంనాటి అంశం ఇది) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తుత్వ ప్రకటన చేసినవారితో అనుచరులు యుద్ధం చేయడానికి గల కారణమేమనగా వారందరు ఇస్లామీయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాట పట్టినవారే. పైగా ఇస్లామీయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా యుద్ధాన్ని ప్రకటించిన వారు. వారు రజి మరల ఇలా తెలిపారు:. మౌలాన గారు ఇస్లామీయ లిటరేచర్ పట్ల చాలా ఎక్కువ అవగాహన ఉన్నదని ప్రకటన చేస్తుంటారు. కావున వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తపర్చుటకు ముందు ఇస్లామీయ చరిత్రను చదివినచో వారికి ముసైల్మా కజ్జాబ్, అస్వద్ అన్సీ, సజాఅ బిన్త్ హారిస్, తులైహా బిన్ ఖువైలద్ అసదిలు అందరికి అందరు మదీనా ప్రభుత్వానికి విధేయులుగా ఉండడాన్ని తిరస్కరించారు. పైగా తమ తమ ప్రాంతాలలో తమ తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు: తారీఖ్ ఇబ్నే ఖుల్దూన్ను శ్రద్ధతో చదివినచో మౌలాన గారికి తమ అభిప్రాయం సరైనది కాదని ఎంతో స్పష్టముగా అర్థమయ్యేది. ఆ గ్రంథంలో ఈ విధముగా లిఖించబడి యున్నది. అరబ్ దేశంలో ఉన్న వారందరు సాధారణ ప్రజలైనను, సంపన్న కుటుంబాలకు చెందిన వారైనను అందరికి అందరు ధర్మభ్రష్టతను అవలంభించినట్లు వార్తలు మదీనాకు చేరాయి. కేవలం ఖురైష్ మరియు సఖీఫ్ అనే రెండు తెగల వారే ధర్మభ్రష్టత నుండి దూరంగా ఉన్నారు. మరోవైపు ముసైల్మా వ్యవహారం చాలా తీవ్రరూపాన్ని దాల్చసాగింది. తే మరియు అసద్ జాతుల వారు తులైహా బిన్ ఖువైలద్ విధేయతను స్వీకరించారు. ఘత్ఫాన్ కూడ ధర్మభ్రష్టత్వాన్ని అవలంభించారు. హవాజాన్ కూడ జకాత్ చెల్లించడానికి నిరాకరించారు. బనూ సులైమ్కు వంశీయులు కూడ ధర్మభ్రష్టతను ఎంచుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు నియమించిన అమీర్లు కూడ యమన్ మరియు యమామ మరియు బనూ అసద్ మరియు ఇతర ప్రాంతాలకు చెందిన నగరాల నుండి వెనుదిరిగి పోయారు. వారు ఇలా తెలిపారు. అరబ్కు చెందిన పెద్దలు మరియు చిన్నలు అందరు విధేయతను తిరస్కరించారు. హజ్రత్ అబూబకర్ రజి ఉసామా తిరిగి వచ్చినచో వీరితో యుద్ధం చేయును అని ఎదురు చూడసాగారు. కాని అబస్ మరియు జుబ్యాన్ నగరాలకు చెందిన తెగలవారు తొందర పడుతూ మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి అబ్రఖ్ ప్రాంతంలో స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. మరి కొందరు జుల్ ఖస్స ప్రాంతంలో స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. వారితో పాటు బనూ అసద్కు చెందిన ఒప్పందకులు కూడ ఉన్నారు. బనూ కనానకు చెందిన కొందరు యువకులు వారితో

కలిసిపోయారు. వారందరు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు తమ తమ బృందాలను పంపారు. ఆపై నమాజ్‌ల వరకు సరే ఈ విషయంలో మేము మీ మాటను వింటాము. వారందరు మదీనాకు నలువైపుల ఏకమయ్యారు. ఆపై ఇలా అన్నారు. నమాజ్ విషయంలో మేము మీ మాటను వినడానికి సిద్ధముగా ఉన్నాము. కాని జకాత్ చెల్లించడానికి మాత్రం మేము సిద్ధముగా లేము అని తమ అభిప్రాయాలను పంపారు. కాని హజ్రత్ అబూబకర్ రజి వారి అభిప్రాయాన్ని ఖండించారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా పేర్కొన్నారు. ఈ ఒక్క ఆధారంతో తెలియునదేమనగా, అనుచరులు ఎవరితోనైతే యుద్ధం చేశారో వారందరు ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసినవారు. వారు పన్నులు చెల్లించడాన్ని వ్యతిరేకించారు. పైగా మదీనాపై దాడులు చేశారు.

ఒకవేళ మన మాటను అంగీకరించనిచో మనం దాడులు చేద్దాం అనే ఆలోచనతో వారందరు మదీనా చుట్టు ప్రక్కల ఏకమైయ్యారు. ముసైల్మా స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో హుజూర్ (స)కు ఒక లేఖ వ్రాసాడు. అందులో అరబ్ దేశానికి చెందిన సగ భాగం మాది అని, మిగిలిన సగ భాగం ఖురైష్‌లది అని నాకు ఆదేశం అందినది అని వ్రాసాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత హిజర్ మరియు యమామలో హుజూర్ (స) నియమించిన జకాత్ సేకరులైన సుమామ బిన్ ఆసాల్‌ను అక్కడి నుండి పంపించాడు. స్వయముగా తనకు తానుగా ఆ ప్రాంతానికి నాయకుడిగా ప్రకటించుకున్నాడు. ఆపై ముసల్మానులపై దాడులు చేశాడు. అదే విధముగా మదీనాకు చెందిన ఇద్దరు అనుచరులు హబీబ్ బిన్ జైద్ రజి మరియు అబ్దుల్లాహ్ బిన్ వహబ్ రజిఅను బంధించాడు. వారి ఇరువురితో బలవంతముగా తన ప్రవక్తుత్వాన్ని అంగీకరింప జేసుకోవాలనుకున్నాడు. ఈ ఆంశంను గూర్చి ముందుగానే ప్రస్తావించడం జరిగింది. అబ్దుల్లాహ్ బిన్ వహ్‌బ్ భయంతో అతని ప్రకటనను అంగీకరించాడు. కాని హబీబ్ బిన్ జైద్ రజి మాత్రం అతని ప్రకటనను అంగీకరించుటకు నిరాకరించారు. అందుకు కోపంతో ముసైల్మా వారి అవయవాలను ఒక్కొక్కటిగా కోసి మంటలో వేశాడు. అదే విధముగా యమన్‌లో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జకాత్ సేకరులను అధికారులుగా నియమించారు. వారిలో కొందరిని బంధించాడు కూడ. మరి కొందరికి భయంకరమైన శిక్షలను విధించాడు. అదే విధముగా తిబ్రిలో ఇలా లిఖించబడి యున్నది. అస్వద్ అన్సీ కూడ తిరుగుబాటు పతాకంను చేత పట్టినాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన పర్యవేక్షకులను హింసించేవాడు. వారి నుండి జకాత్ సంపదను దోచుకున్నాడు. ఆ తరువాత అతడు సనఅలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన అధికారి షహరే బిన్ బాజాన్‌పై దాడి చేశాడు. చాలా మంది ముసల్మానులను హత మార్చాడు. దోపిడిలు, దొంగతనాలు చేశాడు. గవర్నర్‌ను హత్య చేశాడు. గవర్నరన్ హత్య చేసిన తరువాత అతని ముస్లిం భార్యను బలవంతముగా పెళ్ళి చేసుకున్నాడు. బనూ నజ్రాన్ తెగవారు కూడ తిరుగుబాటుకు పాల్పడ్డారు. వారు కూడ అస్వద్ అన్సీతో కలిసిపోయారు. వారు కూడ ఇద్దరు అనుచరులు అమర్ బిన్ హజమ్ మరియు ఖాలిద్ బిన్ సయీద్ రజిలను తమ ప్రాంతం నుండి వెళ్ళగొట్టారు.

ఈ ఘటనలన్నింటిని చూసినచో ప్రవక్తుత్వ ప్రకటన చేసినవారితో వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలో ప్రవక్తుత్వ ప్రకటన చేశారనే కారణంతో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మంను ప్రచారం చేస్తున్నామని ప్రకటించినందుకు యుద్ధం చేయలేదని, వారు ఇస్లామీయ ధర్మశ్రాస్తాని రద్దు చేస్తూ తమ చట్టాలను కొనసాగిస్తున్నందున మరియు తమ ప్రాంతాలలో తామే పాలకులము అని ప్రకటించినందున యుద్ధం చేశారని తెలుస్తుంది. వారు కేవలం తమ ప్రాంతానికి పాలకులము అని ప్రకటన చేయడమే గాకుండా ఆయా ప్రాంతాలలో ఉన్నటు వంటి సహబాలను హత్య చేశారు, ఇస్లామీయ దేశాలపై యుద్ధాన్ని ప్రకటించారు. ఏర్పాటు చేయబడిన ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాటు కార్యకలపాలను చేపట్టారు. తామ ఇష్టానుసారమే కొనసాగుతుందని ప్రకటించారు. వారు రజి ఇలా వ్రాసారు. ఇలాంటి ఘటనలు ఆధారాలుగా ఉన్నప్పటికి మౌలాన మౌదూది గారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులందరు ప్రవక్తుత్వ ప్రకటన చేసిన వారందరితో యుద్ధం చేశారని పేర్కొనడం అబద్ధం కాకపోతే మరేమి అవుతుంది?. ఒకవేళ ఏ వ్యక్తి అయినా అనుచరులు (సహబాలు) మానవ జాతిని హత్య చేయుటను సమంజసమే అని ప్రకటించారని తెల్పినచో ఈ ఆధారం దృష్ట్యా ముసైల్మా కజ్జాబ్ సాధారణ మానవుడా? . అస్వద్ అన్సీ కూడ సాధారణ మానవుడా?. హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి ఇలా తెలిపారు. ఎవరైతే ముక్కలు చెక్కలుగా ఇస్లాం చరిత్రను వివరిస్తారో వారు ఇస్లాంకు సేవచేయడం లేదని గుర్తుంచుకోవాలి. ఒకవేళ వారు నిజంగా ఇస్లాంకు సేవ చేయుచున్నచో వారు నిర్భయముగా సత్యానికి ప్రాధాన్యతను ఇవ్వండి. అభిప్రాయాలను, ఘటనలను వాస్తవానికి భిన్నముగా ప్రకటించడాన్ని పూర్తిగా మానుకోండి. (సేకరణ మౌలాన మౌదూది గారి సంచిక " ఖాదియాని సమస్య" కు సమాధానం.,. అన్వారుల్ ఉలూమ్ సంపుటి 24, పుట 11-14)

మొత్తానికి అరబ్ దేశంలో దుష్టులందరిని అంతమొందించడం వలన తిరుగుబాటు వ్యవహారం పూర్తిగా అంతమైపోయింది. ఒక చరిత్రకారుడు ఈ విధముగా వ్రాసాడు: అరబ్‌కు చెందిన తిరుగుబాటు మొత్తం అంతమైపోయింది. ధర్మభ్రష్టులందరిని నాశనం చేయడమైనది.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు దేశంలో నెలకొన్న అల్లరులను, అలజడులను చాలా వేగంగా అణిచేయడం జరిగింది. ఈ చర్య వారి గొప్ప సామర్థ్యానికి అద్దం పట్టుతుంది. వారికి అడుగు అడుగున ఏ విధముగా అల్లాహ్ తాలా సహాయ సహకారాలు అందినాయో కూడ దీని ద్వారా తెలుస్తుంది.

ఒక సంవత్సరం కంటే తక్కువ కాలంలోనే అల్లరులను, ధర్మభ్రష్టతను అణిచి వేయడం, అరబ్ భూభాగంలో మరల ఇస్లామీయ ప్రభుత్వాన్ని సుస్థిర పర్చడం, ప్రపంచాన్ని ఆశ్చర్యపర్చింది. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హుకు ఇస్లాంకు లభించిన విజయం వలన చాలా సంతోషం కల్గింది. కాని ఆ సంతోషంలో ఎలాంటి అహంకారం, గర్వం ఎక్కడ కనిపించలేదు. ఎందుకనగా ఈ విజయం అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు అతని సహాయ సహకారాల వలనే సాధ్యమైనదని వారికి తెలుసు. కేవలం ఒక గుప్పెడు ముసల్మానులతో అరబ్ దేశంలోని ధర్మభ్రష్టులందరిని, ఆయుధా బంధాగారం గల సైనికులను ఎదురించి వారిని ఓడించి ఇస్లాం యొక్క పతాకమును ఎంతో వైభవముగా, ప్రశంసనీయంగా మరల సుస్థిర పర్చడం సాధ్యంకాదని తెలుసు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ముందు ఉన్నటు వంటి మరొక సమస్య ఏమిటనగా ధర్మఏకత్వమును పటిష్టం చేసి, ఇస్లాంను అత్యున్నత స్థాయి వరకు తీసుకవెళ్ళడం కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలి?. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి రాజకీయ ప్రస్థానం కేవలం ఇస్లాం యొక్క వైభవంతోనే ముడిపడియున్నది. ఈ ఆకాంక్షయే వారి మనస్సులో, మేధస్సులో నిండియున్నది.

(హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 243-244, అనువాదం అంజుముల్ సుల్తాన్ షహబాజ్, బుక్ కార్నర్ షోరూం జీలం)

ప్రతి ధర్మభ్రష్టుడిని అంతమొందించడం వలన ఇకపై ఖలీఫ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముందు ఎలాంటి అల్లరులు నిలబడవు అని ప్రతి ఒక్కరికి తెలిసిపోయింది. కాని సాధారణ ప్రజానికం వలే హజ్రత్ అబూబకర్ రజి సంతోషంతో నిండిపోలేదు. అంత మొందించిన తిరుగుబాటుతనంను, ధర్మ భ్రష్టతలను అన్యదేశాలు మరల సృష్టించి ఆశాంతిని వ్యాపించవచ్చునని, ఈ అల్లరులు, అలజడులు తాత్కాలికంగానే సద్దుమణిగా ఉండవచ్చునని కూడ వారు గ్రహించ సాగారు. ఇస్లాంకు వ్యతిరేకముగా ఉన్నటు వంటి బాహ్య శక్తులనగా పెద్ద పెద్ద రాజ్యాలు అని అర్థం. అవి అరబ్ దేశ సరిహద్దులలో మరల అల్లరులను, అలజడులను సృష్టించవచ్చును. అందుకే వారు రజి ఎలాంటి అప్రమత్తతలో లేకుండిరి. తదుపరి విపత్తుకు భీజం పడకముందే ఈ సమయంలోనే అరబ్‌కు చెందిన తెగల వారి ఆలోచనలను, వారి శ్రద్ధను మళ్లించడం సమంజసం అని భావించారు. తద్వారా వారికి ఇస్లామీయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా పావులు కదపకుండా అడ్డుకోవచ్చునని భావించారు. ఫలితముగా ముసల్మానులు కూడ ప్రశాంతంగా ఉంటారు. ముసల్మానులు కూడ మనస్ఫూర్తిగా ధార్మిక ఆదేశాలను ఆచరిస్తుంటారు.

(సయ్యదినా సిద్దీఖే అక్బర్ రచయిత హకీం గులాం నబీ ఎం.ఏ పుట 178)

ఈ క్రమంలోనే అరబ్ సరిహద్దులను పటిష్టం చేస్తూ, ఇస్లామీయ ప్రభుత్వాన్ని సురక్షితముగా కాపాడడం కోసం తగిన చర్యలను ప్రారంభించారు. అదే విధముగా ఇస్లామీయ సందేశాన్ని ఆయా అగ్రరాజ్యాలకు అందజేయాలని తద్వారా ఆయా జాతులవారు అంతర్జాతీయ్య ఇస్లాం సందేశాన్ని స్వీకరిస్తూ లేదా అర్థం చేసుకుంటూ

స్వయముగా అర్థం చేసుకొని శాంతియుతముగానైన జీవితాలను జీవిస్తారని భావించారు. ఫలితముగా ఇతరులు కూడ వారి చెడుల నుండి సురక్షితముగా ఉంటారని, స్వతంత్రులుగా వారు శాంతియుత జీవనాన్ని కొనసాగిస్తూ స్వేచ్ఛతో తమ తమ ధర్మాన్ని మతాచారాలను అనుసరిస్తారని కూడ భావించారు. మొత్తానికి ఇందుకోసం హజ్రత్ అబూబకర్ రజిఎలాంటి చర్యలు తీసుకున్నారు?. ఎలాంటి వివేకతతను ప్రదర్శించారు?. అనే అంశాలను గూర్చి చారిత్రక గ్రంథాలలో ఈ విధముగా లిఖించబడి యున్నది. ధర్మభ్రష్టులతో యుద్ధం చేసిన తరువాత, యుద్దాల పరంపర ముగిసిన తరువాత హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి తదుపరి కార్యాచరణను గూర్చి ఆలోచించసాగారు. అరబ్‌కు మరియు ఇస్లాంకు చాలా కాలంగా శత్రువుగా ఉన్నటు వంటి ఈరాన్ మరియు రోమన్ సామ్రాజ్యాల నుండి సురక్షితముగా ఉండడం కోసం ఒక ప్రణాళికను రూపొందించారు. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ ఈ రెండు రాజ్యాలు అరబ్‌ను తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించాయి. ఈ మధ్య కాలంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందడం, చాలా ప్రాంతాల నుండి, తెగల నుండి వ్యతిరేకత , తిరుగుబాటు, ధర్మభ్రష్టత గుండంలో మదీనా రాజ్యం చిక్కుకోవడం జరిగింది. కొన్ని చోట్ల ఈ అల్లరులు అలజడుల వెనుక ఈ అగ్రరాజ్యాల హస్తం ఉన్నట్లుగా కూడ చాలా స్పష్టముగా కనిపించసాగింది. పైగా ఈ సమయాన్ని అద్భుత అవకాశంగా భావించి హర్కిల్ సైన్యం సిరియా సరిహద్దులలో, ఈరాన్ సైన్యం ఇరాక్ సరిహద్దులలో ఏకమయ్యాయి. అందుకే హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం అన్నిటికంటే ముందుగా రోమన్‌లకు వ్యతిరేకముగా హజ్రత్ ఉసామా రజి నాయకత్వంలో మొదటి సైన్యాన్ని పంపించారు. ఫలితముగా వారు దుష్టులు మరియు దుర్మార్గులైన అగ్ర రాజుల నుండి నిర్భయముగా జీవించవచ్చునని భావించారు. కాని వారు రజి ఇందుకు ఇంకా ఒక ప్రణాళికను రూపొందించక ముందే బెహ్‌రైన్‌లో ధర్మభ్రష్టులు మరియు తిరుగుబాటు దారులను అంత మొందించినటు వంటి హజ్రత్ ముసన్నా బిన్ హారిసా రజి తమ మిత్రులతో కలిసి ఫారిస్ ఖలీజ్ ప్రాంతమైన సముద్రపు అంచున ఉన్నటు వంటి ప్రాంతాలు మరియు ఇరాక్ వైపు యుద్ధానికి బయలుదేరినట్లుగా సమాచారం అందినది.

మొత్తానికి వారు దజ్‌లా మరియు ఫురాత్ డేల్టా ప్రాంతంలో ఉన్నటు వంటి అరబ్ తెగల వారి వరకు చేరుకున్నారు. హజ్రత్ ముసన్నా బిన్ హారిసా రజి బెహ్‌రైన్‌కు చెందిన బికర్ బిన్ వాఇల్ తెగకు చెందినవారు. బెహ్‌రైన్ ప్రాంతం యమామ మరియు ఖలీజ్ ఫారిస్ దేశాల మధ్యలో ఉంటుంది. ఆ దేశంలో నేటి ఖతార్ మరియు అమారత్ దేశాలు కూడ నాటి బెహ్‌రైన్ దేశంలో భాగంగానే ఉండేవి. బెహ్‌రైన్ రాజధానిగా దారైన్ ఉండేది. మొత్తానికి హజ్రత్ ముసన్నా బిన్ హారిసా రజి హజ్రత్ అలా బిన్ హజ్రమి రజితో కలిసి తిరుగుబాటు దారులతో కలిసి యుద్ధం చేశారు. బెహ్‌రైన్ మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలలో ఉన్నటు వంటి ముసల్మానులు కూడ ఇస్లామీయ సైన్యంలో చేరి తిరుగుబాటు దారులకు వ్యతిరేకముగా యుద్ధం చేశారు. వారందరికి సైన్యాధాక్ష్యుడిగా హజ్రత్ ముసన్నా రజి కొనసాగారు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు తదుపరి కార్యాచరణకు ప్రణాళికను సిద్ధం చేసుకోవడానికి ముందే హజ్రత్ ముసన్నా రజి స్వయముగా మదీనాకు చేరుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజికు దిజ్‌లా మరియు ఫరాత్ యొక్క డెల్టా ప్రాంతాలలో ఉన్నటువంటి అరబ్ తెగల పరిస్థితులను గూర్చి తెలియజేశారు. ఈ తెగల వారు ఇరాక్ అధికారం క్రింద జీవనం కొనసాగిస్తున్నారు. వారు ఇరాక్ ప్రాంతీయుల చేత బాధించబడు చున్నారు. వారిని హింసించేవారు. అరబ్‌లు ఎక్కువగా వ్యవసాయం చేస్తుండేవారు. పంటలు కోయడానికి రాగానే ప్రాంతీయులు ఆయ పంటలను దోచుకునేవారు. ఈ క్రమంలోనే హజ్రత్ ముసన్నా బిన్ హారిసా రజి ఈ విధముగా విన్నవించుకున్నారు. మీరు ఇస్లామీయ సైన్యాన్ని పంపించి అక్కడి ప్రజలను కష్టాల నుండి బయటికి తీసుకరండి. ఈ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి మదీనాకు చెందిన సలహదారులను పిలిపించి హజ్రత్ ముసన్నా బిన్ హారిస్ రజి గారి అభిప్రాయాన్ని వెల్లడించి సలహాలను అడిగి తెలుసుకున్నారు. మదీనా ప్రజలకు ఇరాక్ దేశ పరిస్థితులను గూర్చి ఎలాంటి సమాచారం లేకుండెను. కావున హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను పిలిపించి వారి ముందే ఈ వ్యవహారాన్ని పెట్టినచో బాగుంటుంది. వారి నుండి సలహాలు తీసుకున్నచో బాగుటుంది అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌రజి ఆ రోజులలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియమామలో ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి వారిని మదీనాకు పిలిపించారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి మదీనా చేరుకోగానే హజ్రత్ అబూబకర్ రజి ఇరాక్‌పై సైనిక దాడి చేయడాన్ని గూర్చి మరియు హజ్రత్ ముసన్నా రజి అభిప్రాయాన్ని ముందుంచారు. అందుకు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిఈ విధముగా తమ అభిప్రాయాన్ని తెలిపారు. అనగా హజ్రత్ ముసన్నా రజి ఇరాక్ దేశ సరిహద్దులలో ఈరానీయులతో చేపట్టిన యుద్ధం ఒకవేళ అపజేయాన్ని చేకూర్చినచో హజ్రత్ ముసన్నా రజి సైన్యాన్ని అరబ్ వైపు వెనుతీసుకోవడం వలన ఈరానీయులకు ఇంకా ధైర్యం వస్తుంది.

ఒకవేళ ఇలాంటి పరిస్థితులే ఎదురైనచో ఈరానీయులు హజ్రత్ ముసన్నా రజి సైన్యాన్ని ఇరాక్ సరిహద్దుల నుండి బయటికి తరిమివేయడమే గాకుండా బెహ్‌రైన్ మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలపై మరల వారు తమ అధికారాన్ని చెలాయించడానికి, తమ వైభవాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తారు. అలాంటి పరిస్థితులలో ఇస్లామీయ ప్రభుత్వానికి అపద చేకూరుతుంది. కావున ఈ ఆపద రాకుండ ఉండడానికి ముందే మీరు హజ్రత్ ముసన్నా రజికు బలాన్ని చేకూర్చడానికి ఆ ప్రాంతాలకు సైన్యాన్ని పంపించండి. ఈరానీయులు అరబ్ సరిహద్దులలో తమ ఆధిపత్యాన్ని, అధికారాన్ని ప్రదర్శించడానికి ముందే వారిని ఓటమిపాలు చేయాలి. ఫలితముగా తదుపరి రోజులలో ఎన్నడు కూడ వారి వలన అరబ్‌కు ఎలాంటి ఆపద కలుగదు అని సూచించారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజితమ అభిప్రాయాన్ని తెలుపగా వారి అభిప్రాయాన్ని విన్న ఇతర అనుచరులు కూడ హజ్రత్ ముసన్నా రజి గారి సలహాలను కూడ అంగీకరించారు. తద్వారా హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ముసన్నాను సైన్యాధ్యక్షుడిగా నియమించారు. ఇరాక్ సరిహద్దులలో వారితో పాటువారి సైన్యం కూడ ఉన్నది. ఈ క్రమంలోనే వారికి ప్రస్తుతం అరబ్ తెగలవారిని తమతో కలుపుకొమ్మని, వారిని కూడ ఇస్లాంను స్వీకరించునట్లుగా ప్రోత్సహించమని ఆదేశించారు. ఈ క్రమంలోనే త్వరగా మదీనా నుండి మీకు సైనిక సహాయం అందుతుందని, తద్వారా మీరు ఇంకా ముందుకు వెళ్ళవచ్చును అని తెలిపారు.

కొందరు చరిత్ర కారులు ఈ విధముగా పేర్కొన్నారు. ముసన్నా రజి సహాయంను అందించమని కోరడానికి మదీనాకు వెళ్ళలేదు. వారు హజ్రత్ అబూబకర్ రజి కలువలేదు. వారు తమ సైన్యాన్ని తీసుకొని డెల్టా ప్రాంతాల వైపు ముందుకు కదిలారు. ఆపై చాలా దూరం వరకు చేరుకొని ఈరాని సైన్యాధ్యక్షుడైన హుర్‌ముజ్ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. హుర్‌ముజ్ ఆ సమయంలో సరిహద్దు ప్రాంతాల సైన్యానికి సైన్యాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కిస్రా దృష్టిలో అందరి కంటే ఎక్కువ కీర్తి ప్రతిష్టలు ఎవరికైన దక్కినచో అది కేవలం హుర్‌ముజ్‌కు మాత్రమే. ఒకవైపు హజ్రత్ ముసన్నా రజి మరియు హుర్‌ముజ్‌లు యుద్ధం చేస్తుండగానే ఆ విషయం హజ్రత్ అబూబకర్ రజికు తెలిసింది. అప్పటి వరకు వారు ముసన్నా విషయంను గూర్చి అంతగా ఆలోచించలేదు. ఆ వార్తలు తెలియగా హజ్రత్ అబూబకర్ రజి వారిని గూర్చి అన్వేషణ ప్రారంభించగా ముసన్నా రజి బెహరైన్‌లో ధర్మభ్రష్టులు మరియు తిరుగుబాటు దారులతోచేసిన యుద్ధాలలో చాలా క్రియా శీలత పాత్రలను పోషించాడని తెలిసింది.

హజ్రత్ అబూబకర్ రజి ఖాలిద్ బిన్ వలీద్ రజికు తమ సైన్యాన్ని తీసుకొని హజ్రత్ ముసన్నాకు సహాయం అందించుటకు ఇరాక్ వైపు బయలుదేరమని, అక్కడ హుర్‌ముజ్‌పై విజయాన్ని సాధించిన తరువాత హీర ప్రాంతం వైపు ముందుకు కదలమని ఆదేశించారు.

హీర నగరం కూఫా నగరానికి మూడు మైళ్ళ దూరంలోనే ఉన్నది. మొత్తానికి హజ్రత్ ఇయాజ్ బిన్ ఘనమ్ రజిను దూమతుల్ జిందల్‌కు వెళ్ళమని వారికి కూడ ఒక ఆదేశాన్ని పంపారు. దూమతుల్ జిందల్ సిరియా మరియు మదీనాల మధ్యలో ఉన్నటు వంటి ఒక నగరం మరియు కోట. ఆనాటి కాలపు ప్రయాణాల దృష్ట్యా మదీనా నుండి 15, 16 రోజుల దూరంలో ఉంటుంది. అక్కడి దుష్టులు దుర్మార్గులను విధేయులుగా మార్చి అక్కడి నుండి హీరాకు చేరుకొనుము అని ఆదేశం. హజ్రత్ ఇయాజ్ బిన్ ఘనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు. వారు రజి హుదైబియా ఒప్పందం కంటే ముందుగానే ఇస్లాంను స్వీకరించారు. కావున ఒప్పందంలో కూడ పాల్గొన్నారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తమ మరణ సమయంలో సిరియాలో వారిని తమ ప్రతినిధిగా నియమించారు. హజ్రత్

ఉమర్ రజి కూడ వారిని ఆ పదవిలోనే కొనసాగించారు. ఈ క్రమంలో వారు ఇలా అన్నారు. హజ్రత్ అబూఉబైదహ్ రజి వంటి అమీర్ ఒకరిని అమీర్‌గా నియమించినటు వంటి వ్యక్తిని నేను మార్చను అని అన్నారు.

మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి మరియు హజ్రత్ ఇయాజ్ బిన్ ఘనమ్ రజిలలో ఎవరైతే ముందుగానే హీర ప్రాంతానికి చేరుకుంటారో వారికే ఈ యుద్ధానికి నాయకత్వం వహించే అవకాశం లభిస్తుందని తెలిపారు. (సేకరణ: హజ్రత్ అబూబకర్ రజి. సిద్దీఖ్ అక్బర్. ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 261-266, ఇషాఅత్ 2004) (అట్లస్ సీరతున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 68) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 376, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ఫ్రాంగ్ సీరత్ పుట 123)(ఉసదుల్ ఘాబా సంపుటి4, పుట 315, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ )

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి యమామలో తమ బాధ్యతలను నెరవేర్చిన తరువాత వారికి హజ్రత్ అబూబకర్ రజి ఫరజుల్ హింద్ అనగా ఉబుల్లా నుండి యుద్ధాన్ని ప్రారంభించి, ఇరాక్‌కు ఎగువ దిశలో ఉన్నటు వంటి మార్గం ద్వారా ఇరాక్‌లోకి చేరండి, అక్కడి ప్రజలను తమతో కలుపుకోండి, వారిని అల్లాహ్ వైపు ఆహ్వానించండి, వారు ఆసందేశాన్ని స్వీకరించినచో మంచిది. లేనిచో వారి నుండి జిజియాను వసూలు చేయండి, ఒకవేళ వారు జిజియాను చెల్లించనిచో వారితో యుద్ధం చేయండి అని ఆదేశించారు. ఆపై మరల ఇలా ఆదేశించారు. ఎవరిని కూడ తమతో యుద్ధంలో పాల్గొనమని బలవంతం చేయకండి. ఇస్లాంను వీడి తరువాత మరల వారు ఇస్లాంను స్వీకరించిన కూడ వారిని ఎన్నడు సహాయానికి పిలువకండి. ముసల్మానుల ప్రాంతాల నుండి వెళ్ళుచున్నప్పుడు ముసల్మానులను తమతో కలిసిపొమ్మని కోరండి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ రజికు సహాయంను అందించడం కోసం ఒక సైన్యాన్ని తయారు చేయుటలో నిమ్నగమైపోయారు. (అల్ బిదాయతు వన్నిహాయతు లి ఇబ్నే అసీర్ సంపుటి 3, భాగం 6, పుట 338, బఅసు ఖాలిద్ బిన్ వలీద్ ఇలల్ ఇరాక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి యమామ నుండి ఇరాక్ వైపు బయలు దేరడానికి ముందు తమ సైన్యాన్ని మూడు భాగాలుగా విభజించారు. అందరిని ఒకే మార్గంలో పంపలేదు. హజ్రత్ ముసన్న రజిను తాను బయలు దేరడానికి రెండు రోజుల ముందు పంపారు. వారి తరువాత అద్ది బిన్ హాతిమ్ మరియు ఆసిం బిన్ అమర్ రజిలను ఒక్కొక్క రోజు వ్యత్యాసంలో పంపించారు. అందరిని పంపిన తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి స్వయముగా బయలు దేరినారు. హఫీర్ ప్రాంతంలో వారిని కలుసుకుంటాను అని వారందరితో వాగ్దానం చేశారు. అక్కడి నుండి ఒక్కసారిగా అందరం కలిసి మన శత్రువులపై దాడి చేద్దాం అని అన్నారు. హఫీర్ బస్రా నగరం నుండి మక్కాకు వెళ్ళుచున్న మార్గంలో మొదటి ప్రయాణ స్థావరం దూరంలో ఉన్నది. మరల ఇలా లిఖించబడింది. ఈ సరిహద్దు ప్రాంతం ఫారసీయుల ఇతర సరిహద్దు ప్రాంతాల కంటే చాలా ముఖ్యమైనది, ప్రధాన్యత గలది. చాలా పటిష్టమైన సరిహద్దు ప్రాంతం కూడ. ఈ సరిహద్దును పర్యవేక్షిస్తున్న సేనాధిపతి పేరు హుర్‌ముజ్. ఇక్కడి సేనాధిపతి ఒకవైపు భూభాగమైన అరబ్‌లతో మరోవైపు సముద్ర మార్గంలో ఉన్న హిందుప్రజలతో యుద్ధం చేసి విజయాన్ని సాధించి ఉన్నాడు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 309, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)(ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 319)(అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 239, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

మొత్తానికి హజ్రత్ ఖాలిద్ రజి సైన్యం మాత్రం చాల తక్కువ సంఖ్యలోనే ఉన్నది. ఎందుకనగా వారి సైన్యంలో అధిక భాగం యమామ యుద్ధంలో పాల్గొన్నది. రెండవ విషయమేమనగా ఎవరైతే ఇరాక్‌కు వెళ్ళుటకు సిద్ధముగా లేరో వారిని బలవంతం పెట్టకూడదనే ఆదేశం గలదు. అన్నింటికన్న ముఖ్యమైన ఆదేశం ఏమిటనగా, గతంలో ఇస్లాంను వీడి మరల ఇస్లాంను స్వీకరించిన వారిలో ఎవరిని కూడ ఖలీఫా గారి అనుమతి లేకుండా ఇస్లామీయ సైన్యంలో చేకూర్చుకోకూడదు. కావున హజ్రత్ ఖాలిద్ రజి హజ్రత్ అబూబకర్ రజికు సైనిక సహాయం అందించమని ఒక లేఖ వ్రాసారు. అందుకు వారు రజి ఖఅఖఅ బిన్ అమర్ రజిను వారికి సహాయంను అందించడానికి పంపారు. ప్రజలకు చాలా ఆశ్చర్యం వేసింది. అందుకని వారు హజ్రత్ అబూబకర్ రజితో మీరు ఖాలిద్‌కు సహాయం చేయడం కోసం ఒక వ్యక్తినే పంపుచున్నారా?, నిజానికి చూసినచో అతని సైన్యపు అధిక భాగం వేరు వేరు ప్రాంతాలలో ఉన్నది కదా? అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఏ సైన్యంలో ఖఅఖఅ వంటి వ్యక్తి ఉంటాడో ఆ సైన్యం ఎన్నడు ఓటమిని చవి చూడదు అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ఖఅఖఅ చేతిలో హజ్రత్ అబూబకర్ రజి ఖాలిద్ రజికు ఒక లేఖను పంపారు. అందులో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ స్థిరముగా ఇస్లాంలో కొనసాగిన మరియు ధర్మభ్రష్టులకు వ్యతిరేకముగా యుద్ధం చేసిన ముసల్మానులలో కొందరిని ఈ సైన్యంలో పాల్గొనమని ప్రేరేపించండి. ఈ లేఖ అందడంతోనే హజ్రత్ ఖాలిద్ రజి తమ సైన్యాన్ని క్రమబద్ధీకరించడం ప్రారంభించారు.

(హజ్రత్ అబూబకర్ రజి సిద్దీఖే అక్బర్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్, అనువాదం పుట 268, ఇషాఅత్ 2004)

ఇరాక్‌కు చెందిన వ్యవసాయ రైతులను గూర్చి హజ్రత్ అబూబకర్ రజి ఈ విధముగా వసియ్యత్ చేశారు. ఆ వసియ్యత్ కూడ వివేకంతో కూడికున్నది. ఈ ఆంశంను గూర్చి ఈవిధముగా లిఖించబడింది. ఇరాక్ రాజ్యంలో అరబ్‌లు రైతులుగా పని చేసేవారు. పంటలు పండిన తరువాత వారికి చాలా తక్కువగా ప్రతిఫలాన్ని ఇచ్చేవారు. ఎక్కువ పంటలు ఈరాన్‌కు చెందిన భూస్వాములు, భూమి యజమానులు చేజిక్కించుకునేవారు. ఈ భూస్వాములు పేదఅరబ్‌లపై చాలా దౌర్జన్యం చేసేవారు. వారితో బానిసలకంటే హీనముగా వ్యవహరించేవారు. హజ్రత్ అబూబకర్ రజి ఇరాక్‌లో ఉన్నటువంటి అరబ్ రైతులకు యుద్ధ సమయంలో ఎలాంటి నష్టం కలుగకుండా చూడాలని, వారిని హతమార్చ కూడదని, వారిని బంధించకూడదని తమ సేనాధిపతులందరిని ఆదేశించారు. మొత్తానికి వారితో ఎలాంటి చెడు వ్యవహారాన్ని వ్యవహరించకూడదని తెలిపారు. ఎందుకనగా వారు కూడ వీరి వలే అరబ్బులే. పైగా వారు ఈరానీయుల దౌర్జన్యాలను సహిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో అరబ్‌ల ప్రభుత్వం ఏర్పడినచో వారి పీడిత జీవితం మారిపోతుందనే భావాలను మరియు ఒకే జాతి వారైనందున వారికి కూడ సరైన న్యాయం ధర్మం చేకూరుతాయని, వారికి కూడ సమానమైన స్వాతంత్ర్యం లభిస్తుందనే ఆలోచనలు వారిలో కల్పించాలి. హజ్రత్ అబూబకర్ రజి గారి ఈ వివేకవంతమైన నిర్ణయం ముసల్మానులకు చాలా ప్రయోజనాన్ని చేకూర్చింది. వారి విజయపు మార్గంలో సౌలభ్యాలు కలిగాయి. అంతకు మించి మనం ముందుకు వెళ్ళినచో వెనుక నుండి శత్రువులు దాడులు చేయవచ్చును అనే భయం కూడ లేకుండ పోయింది.

(హజ్రత్ అబూబకర్ రజి సిద్దీఖే అక్బర్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 267-268. ప్రచురణ 2004)

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి నిబాజ్‌లో స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్న సమయంలో హజ్రత్ ముసన్నా రజి తమ సైన్యంతో ఖఫ్ఫాన్‌లో ఉన్నారు.

నిబాజ్ బస్రా మరియు యమామ దేశాల మధ్యలో ఉన్నటు వంటి నగరం. ఖఫ్ఫాన్ కుఫాకు సమీపంలో ఉన్నటువంటి ఒక నగరం. హజ్రత్ ఖాలిద్ రజి హజ్రత్ ముసన్నా రజి వైపు ఒక లేఖ వ్రాసారు. అందులో మీరు నా వద్దకు రండి అని గలదు. దానికి తోడుగా హజ్రత్ అబూబకర్ రజి గారి లేఖను కూడ పంపించారు. ఆ లేఖలో కూడ హజ్రత్ అబూబకర్‌రజి హజ్రత్ ముసన్నా బిన్ హారిస్ రజిను హజ్రత్ ఖాలిద్ రజి నాయకత్వంలో కొనసాగమనే ఆదేశం గలదు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 308, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)(ఫ్రాంగ్ సీరత్ పుట 296)(ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 434, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ఇవన్నియు తారీఖే తిబ్రికి చెందిన కథనాలు. ముందుగా ఆ విధమైన కథనం గలదు. ఆ తరువాత ఈ కథనం అనగా ఖాలిద్ రజిను హజ్రత్ అబూబకర్ రజి స్వయముగా పంపించారు. మొత్తానికి యుద్ధం జరిగింది. ఏ ఏ యుద్ధాలు జరిగాయి? వాటి పేర్లు ఏమిటి? వాటి విజయ గాథలను తరువాత ప్రస్తావించెదను. ఈరానీయులకు వ్యతిరేకముగా ముసల్మానులు ఇరాక్ ప్రాంతంలో చేసిన యుద్ధాలలో అల్లాహ్ తాలా ముసల్మానులకు హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో విజయాలను అనుగ్రహించాడు. వాటిని గూర్చి తరువాత ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్!. (సమాప్తం)

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి విద్యా నిధులలోని కొన్ని సూచనలను వారి వచనముల ఆధారముగా ....

నిజమైన పుణ్యము అల్లాహ్ ఉనికిలోనే గలదు, అతని వైపు నుండే పుణ్యము వచ్చునను విషయ జ్ఞానము అల్లాహ్‌ను పొందుటకు అవసరమని స్పష్టము చేసిరి. అల్లాహ్ బోధనను పాటించుటతో అది లభించును. ఫలితముగా దైవ బహుమతులు, అతని సామీప్యము కలుగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ తప్ప సంపూర్ణముగా మరెవ్వరు పుణ్యులు కాదు. అన్ని ఉత్తమ ప్రవర్తనలు, పుణ్యములన్నియు అతనితోనే నిరూపితమైనవి. ఎవరైనా తన మనస్సు, కోరికను అంతము చేసి ఆ సర్వ మేలు గల ఉనికి నుండి సామీప్యము పొందునో అంతే దైవ ప్రవర్తనలు అతని మనస్సుపై ప్రకాశించును".

(అనగా ఎవరైనా ఎంత వరకు తన మనస్సు, కోరికను అనగా అభిలాష, ఇష్టమును వీడి అల్లాహ్ సామీప్యమును పొందుటకు కృషి చేయునో అంతే అతనికి అతని సామీప్యము లభించును. దైవ ప్రవర్తనలు అతనిపై ప్రకాశించును. మానవుడు తన మనస్సును త్యజించి, మానవుడు తన ఇష్టములను వదిలి, అల్లాహ్‌లో లీనమగుటకు ప్రయత్నించినప్పుడు ఫలితముగా అల్లాహ్ సత్‌ప్రవర్తనలు, అల్లాహ్ లక్షణములకు ప్రతిరూపముగా మానవుడు మారును. ఎంత ఎక్కువ అల్లాహ్ రంగులో మునిగిపోవునో అంతే అల్లాహ్ ఆజ్ఞలను పాటించు అనుగ్రహము లభించును. దిన దినము పెరిగిపోవును.)

"కావున దాసునికి లభించు విశిష్టతలు, స్వచ్ఛమైన నడవడి దైవ సామీప్యముతోనే లభించును. సృష్టి తనంతట తాను శూన్యమైనందున ఇటులనే జరగవలసి యుండెను. పవిత్ర ఖురాన్‌ను పూర్తిగా అనుసరించిన వారి హృదయాల పైనే దైవ ఉన్నత ప్రవర్తనల కాంతి పడును".

పవిత్ర ఖురాన్‌ను సంపూర్ణ రీతిలో అనుసరించిన వారి హృదయాలపైనే అల్లాహ్ ఉన్నత ప్రవర్తనల కాంతి ప్రకాశించును.

మరల ఇట్లనిరి. "నిజమైన అనుభవము ద్వారా తెలియునదేమనగా స్వచ్ఛమైన చెలిమ, ఆధ్యాత్మిక ఉత్సాహము, ప్రేమతో నిండిన ఉద్రేకము నుండి వెలువడే గొప్ప ప్రవర్తనల ఉదాహరణ ప్రపంచములో మరెక్కడా కనిపించదు. నిస్సందేహముగా నోటితో ప్రతి ఒక్కరు ప్రకటన చేయవచ్చును. అనవసరమైన మాటలు ప్రతి ఒక్కరు మాట్లాడవచ్చును. కాని నిజమైన అనుభవమునకు చెందిన ఇరుకైన ద్వారము నుండి సురక్షితముగా బయటపడేవారు వీరు మాత్రమే. ఇతరులు పలు ఉత్తమ ప్రవర్తనలు చూపినను వారు కృత్రిమంగా, అసహజముగా చూపుతురు. ..." (అల్లాహ్ లక్షణములను అలవర్చుకొనుటకు ప్రయత్నించు వాడు, పవిత్ర ఖురాన్ ఆజ్ఞలను పాటించుటకు కృషి చేయువానితోటే ఇటువంటి ప్రవర్తనలు వెలువడును. ఇతర ప్రపంచము అనగా ఇతరులు ఉత్తమ ప్రవర్తనలు ప్రదర్శించినను లేదా ప్రదర్శితమైనను అది కృత్రిమ, అసహజము, నటన మాత్రమే అగును.)

ఇట్లనిరి. "తమ మలినమును దాచి పెట్టి, తమ వ్యాధులను దాచి పెట్టి తమ అసత్య నాగరికతను ప్రదర్శింతురు". (వారిపై నున్న మలినము, త్రుప్పును వారు దాచి పెట్టిరి. సద్గుణములు సహజముగా నుండవు. పైపైన పూత పూయబడి వుండును. కృత్రిమము, నటన వుండును).

ఇట్లనిరి. "తమ అసత్య నాగరికతను ప్రదర్శింతురు". (వారు సర్వమును దాచిపెట్టుదురు). "...అతి అల్ప విషయములలో వారి నిజస్వరూపము బయట పడును". (పరీక్ష ఆసన్నమైనప్పుడు, పరీక్షించబడినప్పుడు నిజస్వరూపము బయట పడును. స్వంత వాజ్యములున్నప్పుడు ఏ స్థాయిలో వున్నారో తెలిసిపోవును. అసత్యము, సత్యము, ప్రవర్తనలు అన్ని వెలువడును. ఎంత అబద్ధమున్నదో ఎంత వరకు సత్యమును దాచి పెట్టుచున్నారో తెలిసిపోవును. ప్రవర్తనలు ఎంత వరకు చూపబడుచున్నాయో తెలియును. ఇలా జరగకున్నను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఒక ఉదాహరణ ఇట్లు తెలిపిరి. ఒక సారి ఉన్నత చదువులు చదివిన వారి ఒక విందు ఏర్పాటయ్యెను. వారు సమాజములో పెద్దలుగా చెలామని అగుదురు. నేడు నిష్కపటముగా వ్యవహరించవలెనని అక్కడ నిర్ణయించుకొనిరి. ఈ నిష్కపటమేమనగా వారి అభిప్రాయము ప్రకారమే చేయగలిగిన నీచ పనులన్ని అక్కడ చేయబడినవి. ఇటుల వారి నిజస్వరూపము బహిర్గతమయ్యెను.)

ఇట్లనిరి. "గొప్ప ప్రవర్తనలలో తమ ప్రపంచము, తమ సమాజపు ఉత్తమ నిర్వహణను వారు ఇందులోనే చూచినందున కృత్రిమము, నటనను తరచు ప్రదర్శింతురు". (ఈ కృత్రిమము, నటన, ప్రవర్తనలు ఎందుకు ప్రదర్శించబడును? ఎందుకనగా వారు తమ ప్రపంచము, ప్రాపంచిక విషయాలలో, సమాజములో ఈ విషయములను చూపుట తప్పనిసరి అని వారు భావింతురు. ఇటుల మాకు ప్రయోజనము కలుగునని ప్రదర్శించబడును. అల్లాహ్ ప్రీతిని పొందుటకు కాదు.)

ఇట్లనిరి. ".... ప్రతి చోట తమ అంతర్గత అంశములను అనుసరించినచో సామాజిక లక్ష్యాలలో అవరోధము ఏర్పడును..." (వారి హృదయములలో ప్రవేశించిన మలినము, అంశములను అనుసరించినచో, వాటిని పాటించినచో వారి ప్రాపంచిక కార్యములు కూడ ప్రభావితమగును. వాటిలో అవరోధము ఏర్పడును. కనుక ప్రవర్తనలు స్థిరపరచుటకు కాక స్వార్థము కొరకు ప్రవర్తనలను చూపుదురు. అల్లాహ్ ప్రీతిని పొందుటకు ప్రవర్తనలను పాటించవలెను. ఇతరులకు మేలు కలుగవలెనని ప్రవర్తనలను చూపవలెను.) (వారి ఉద్దేశము ఇది కాదు)

ఇట్లనిరి. "స్వభావపరంగా తమ స్థాయి ప్రకారము వారిలో కూడ సద్గుణముల కొంత స్వభావముండును. కాని అది మనస్సు కోరికల ముళ్ళుల క్రింద దాగి వుండును. మానసిక ఉద్దేశాలు కలుషితము కానిదే అల్లాహ్ కొరకు స్వచ్ఛమైనదిగా వుండదు. కావున అది సంపూర్ణ దశకు చేరుట అసాధ్యము. అల్లాహ్‌కే అంకితమై, స్వచ్ఛమైన రీతిలో యుండిన వారిలోనే ఆ విత్తనము సంపూర్ణ దశకు చేరును. ఇతరుల అభిలాష నుండి పూర్తి ఖాళీగా పొంది వారి మనసులను అల్లాహ్ స్వయాన తన పవిత్ర ప్రవర్తనలతో నింపును..." (వారు ఇదంతయు అల్లాహ్ కొరకు చేయుదురు. ఇతరుల కాలుష్యము అనగా అల్లాహ్ తప్ప ఇతరుల కాలుష్యము నుండి వారు సంపూర్ణముగా పవిత్రులగుదురు. అల్లాహ్ తమ ప్రవర్తనలను వారిలో నింపును.) "......వారు ఎంతగా అతనికి ప్రియులో అంతగా వారి హృదయములో ప్రవర్తనలను ప్రియమైనవిగా చేయును. వారు అల్లాహ్‌లో లీనమైనందున అల్లాహ్ ప్రవర్తనలను ఎంతటి స్థాయిలో పొందుదురనగా వారు అల్లాహ్‌నకు ఒక పరికరమగుదురు. దానితో అతడు తన ప్రవర్తనలను బహిర్గతము చేయును. వారిని దాహము, ఆకలితో పొంది వారికి తన ప్రత్యేక చెలిమతో విలువలతో కూడిన నీరు త్రాగించును....." (అనగా సద్గుణముల, ఆధ్యాత్మికతతో కూడిన మంచి నీరు త్రాగించును.)

(బరాహీనె అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 541,542 హాషియా దర్ హాషియా నం. 3)

దైవ సామీప్య పద్ధతి గురించి మరో చోట ఇట్లనిరి.

"అల్లాహ్ మోసమునకు గురి కాడు. అతని ప్రేమలో సహజముగా చేపల వలె ఈదుచు, అతనికే అంకితమై, అతని విధేయతలోనే లీనమగు వారినే అతడు సమీపులుగా చేసుకొనును. కావున ఈ వాక్యము ఒక నిజమైన నిష్టాపరునిది కారాదు.... (దీని గురించి పలు ధర్మముల, వ్యక్తుల అభిప్రాయము). "అనగా అల్లాహ్ తప్ప అందరు మలినము గల వారే, మరెవరు ఎన్నడు పవిత్రము కాలేదు. కాలేడు".

ఇట్లనిరి. "అనగా అల్లాహ్ తన దాసులను వృధాగా పుట్టించెను. కాదు కాదు నిజమైన రహస్యము, జ్ఞానము ప్రకారము వాస్తవమైన వాక్యము ఇట్లు గలదు.

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

అల్లాహ్ పద్ధతేమనగా తన ప్రేమ కలిగిన వారిని పవిత్రము చేయుచూ వున్నాడు. కాని నిజమైన పవిత్ర, పరిశుద్ధ చెలిమ అల్లాహ్‌యే. ఎవరైతే స్మరణ, ప్రార్థన, ప్రేమతో అతన్ని సదా గుర్తుంచుకొందురో అల్లాహ్ తన లక్షణమును వారిపై వేయును. అల్లాహ్ ఉనికిలో గల స్వచ్ఛమైన దానిని అప్పుడు వారు ఛాయ రూపముగా కొంత భాగము పొందుదురు".

(సత్ బచన్ రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 210)

మరల ఇట్లనిరి. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించినప్పుడే అల్లాహ్ మన ముందుంచిన ఈ ఉత్తమ ప్రవర్తనలు, పుణ్యములు లభించును. అల్లాహ్ సామీప్యమును పొందు మార్గము, మార్గదర్శనము, విద్యతో ముడిపడివున్నది. ఈ విషయము పట్ల వారిట్లనిరి.

"ఇమాముర్రసుల్‌ను అనుసరించనిదే గొప్ప స్థానములు లభించుననుట అటుంచితే నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తప్ప సన్మార్గపు అల్ప స్థానము కూడ మానవునికి లభించదని మా విశ్వాసము. మన నబీ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన, సంపూర్ణ ఆచరణ లేనిదే గర్వకారణమైన, పరిపూర్ణమైన ఏ గౌరవము, సామీప్యము లభించదు. మనకు లభించునది ప్రతిది ఛాయ, ఆధారముగా లభించును". (ఇజాలయె ఔహామ్ భాగము ఒకటి సంపుటి 3 పుట 170)

ఇస్లాం వాస్తవమేమిటి, ఒక ముస్లిం ఎట్లుండవలెను, అల్లాహ్ సామీప్యము ఒక ముస్లింను ఏ స్థాయి వరకు చేర్చునో వారిట్లు తెలిపిరి.

"బలిదానపు మేక వలె తన మెడను అల్లాహ్ ముందుంచుట ఇస్లాం వాస్తవికత. తన కోరికలన్నిటిని వదులుట, దైవ కోరిక, సంతోషములో లీనమగుట. అల్లాహ్‌లో మునిగి తనపై ఒక మరణమును తెచ్చుకొనుట. మరో దానిపై ఆధారపడక అతని స్వంత ప్రేమతో సంపూర్ణ రంగు పొంది కేవలము ప్రేమోత్సాహముతో అతని విధేయత వహించుట. అతనితోనే దర్శించు కనులను, అతనితోనే విను చెవులను పొందుట. అతని వైపే శ్రద్ధ వహించు హృదయము కల్పించుకొనుట, అతని కదలికతోనే పలుకు నాలుక పొందుట. ఈ స్థానము పైనే సర్వ పుణ్యములు అంతమగును. తమపై మోపిన బాధ్యతలన్నిటిని మానవ శక్తులు నిర్వర్తించును"....

(పుణ్యము అనగా మానవుడు అల్లాహ్‌ను పొందుటకు ప్రయత్నించవలెను. అన్ని రకాల కష్టములను అధిగమించి అల్లాహ్‌ను పొందుటకు కృషి చేయవలెను)

మరల ఇట్లనిరి. "........మరల మానవుని మనస్సుపై మరణము సంభవించును. అప్పుడు అల్లాహ్ దయ తన సజీవ వాక్యము, ప్రకాశించు కాంతులతో రెండవ సారి జీవితము ప్రసాదించును. అది అల్లాహ్ మనోహరమైన వాక్యముతో సన్మానించబడును. వివేకములు పరిశోధించలేని, కనులు దాని రహస్యము చేరలేని సూక్ష్మాతి సూక్ష్మమైన కాంతి ఒక ముస్లిం స్వయముగా మానవుని హృదయమునకు చేరువ అగును. అల్లాహ్ ఇట్లు నుడివెను. نَحۡنُ اَقۡرَبُ اِلَيۡهِ مِنۡ حَبۡلِ الۡوَرِيۡدِ (ఖాఫ్ : 17) అనగా మేము అతనికి (మానవునికి) అతని మెడ పెద్ద నరము కంటే చాలా దగ్గరగా వున్నాము. ఇటులనే లీనమైన మానవున్ని అతడు తన సామీప్యముతో సత్కరించును. అప్పుడు అంధత్వము దూరమై కనులు ప్రకాశవంతమగును. ఆ నూతన కనులతో మానవుడు అల్లాహ్‌ను చూడును. అతని పిలుపును వినును. అతని కాంతి దుప్పటితో మడతపెట్టబడినట్లు తనను తాను పొందును. అప్పుడు ధర్మ లక్ష్యము అంతమగును. మానవుడు తన దైవమును దర్శించుకొని నీచమైన జీవిత మలినమైన చొక్కాను తన పై నుండి తీసిపారవేయును......." (మానవునికి అల్లాహ్ సామీప్యము ఈ స్థాయిలో లభించినప్పుడు ప్రాపంచిక వస్తువులతో ధరించిన వస్త్రమును అనగా మలినవైన జీవితము, మలినవైన చొక్కాను అతడు తీసిపారవేయును.) "...మరొక కాంతిమయమైన వస్త్రమును ధరించును...." (కాంతితో కూడిన ఒక నూతన వస్త్రమును ధరించును). "......కేవలం వాగ్దానము, ప్రళయ దినపు నిరీక్షణలో అల్లాహ్ దర్శనము, స్వర్గపు నిరీక్షణ వరకే పరిమితం కాక ప్రపంచములోనే దర్శన, శ్రవణ, స్వర్గపు శుభములను పొందును"

(లెక్చర్ లాహొర్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 160,161)

పశ్చత్తాపపు రెండు రకాలను తెలుపుచు వారిట్లనిరి.

"విశ్వాస పునాదులు దృఢమగు పశ్చత్తాపము పవిత్ర ఖురాన్‌లో రెండు అర్థములలో వచ్చినది. తమ హృదయమును దైవ ప్రేమలో దృఢపరచి విడిగా వున్నప్పుడు ఉద్రేకము పొందు పాపములను అల్లాహ్‌తో సంబంధమేర్పరచుకొని నిరోధించవలెను. అల్లాహ్‌లో లీనమై అతని సహాయమును కోరుట ఇది సమీపుల పశ్చత్తాపము". ఒక హృదయములో సదా అల్లాహ్‌యే గుర్తుండుటకు, మానవుడు అల్లాహ్ ప్రేమలో దృఢపడుటకు అనుక్షణం పశ్చత్తాపపడవలెను. ఇది సమీపుల స్థానము. ".... రెప్ప పాటు కూడ అల్లాహ్ నుండి విడిపోవుటను తమ వినాశనముగా భావింతురు..." అనగా ఒక్క క్షణం కూడ అల్లాహ్ నుండి దూరమగుట మా వినాశనమని భావింతురు. "అల్లాహ్ తన ప్రేమలో సురక్షితముగా వుంచుకొనునని వారు పశ్చత్తాపము చేయుదురు. పశ్చత్తాపపు రెండవ రకమేమనగా పాపము నుండి దూరమై అల్లాహ్ వైపు పరుగెత్తుట. పవిత్ర పోషణ పొంది పాపపు ఎండిన, క్షీణత నుండి విముక్తి పొందుటకు భూమిలో వృక్షము నాటబడినట్లు అల్లాహ్ ప్రేమ బంధీ కావలెను. ఈ రెండు స్థితులను పశ్చత్తాపముతో నామకరణం చేయబబడెను."

అల్లాహ్‌ను గుర్తించుటకు అనేక స్థానములు గలవను విషయమును వివరించుచు వారిట్లనిరి. కాని అల్లాహ్‌ను సరైన రీతిలో గుర్తించగల దైవ సామీప్యమే అన్నిటి కంటే గొప్ప స్థానము. నేను సత్య స్వప్నములు చూసినాను, నాకు సువార్త వాణి, దైవవాణి అందినదని ఆనంద పడకూడదు. దైవవాణి బల్‌అమ్ కు కూడ అయ్యెను. అయినను అతడు సన్మార్గము కోల్పోయెను. కావున సామీప్యమును అన్వేషించుము. అల్లాహ్ ప్రియునితో సంబంధమేర్పడితేనే సామీప్యము లభించును. అతనికి అల్లాహ్ ఎల్లప్పుడు తన కాంతితో ప్రయోజనము కలిగించును. తర్వాత అల్లాహ్ ప్రీతియే దాసుని లక్ష్యమగును. వారిట్లనిరి.

"అతడు అన్నట్లు اَللّٰهُ نُوۡرُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ (అన్నూర్: 36) అల్లాహ్ ఒక జ్యోతి. ఈ జ్యోతితో కలిసి వున్న వాటిని చూచు వాడు దూరము నుండి అగ్ని కాంతిని కాక ఒక పొగను చూచిన వ్యక్తి వంటి వాడు. అందుకే అతడు కాంతి ప్రయోజనములను కోల్పోవును...." (కాంతి ప్రయోజనములు అల్లాహ్ ప్రీతిలో లీనమైతేనే లభించును). ఇట్లనిరి. "....మానవ కాలుష్యమును ఆహుతి చేసే వేడి నుండి కూడ...." ప్రయోజనముల నుండి దూరముండడమే కాక మానవ కాలుష్యమును ఆహుతి చేసే వేడిని కూడ కోల్పోవును. మానవుడైనందున పలు మలినములు అతన్ని ఆవహించి యుండును. ఆ మలినములను దూరము చేయు వేడి, అగ్నిని కోల్పోవును. ఇట్లనిరి. "...పలువురు చూచిన, వివేకమైన నిదర్శనములు లేదా ఊహాజనిత దైవవాణీల నుండి అల్లాహ్ ఉనికిని నిరూపింతురు. ఉదాహరణకు బాహ్య పండితులు, విజ్ఞానులు లేదా తమ ఆధ్యాత్మిక శక్తులతో అనగా సత్యస్వప్నముల ద్వారా అల్లాహ్‌ను నమ్ముదురు. కాని అల్లాహ్ సామీప్యపు జ్యోతి నుండి దూరముందురు...." (వారి వద్ద చూచిన, వివేక నిదర్శనములు కూడ వున్నాయని ఇప్పుడు తెలుపబడెను. కొన్ని సందార్భాలలో దైవవాణీలు, సత్యస్వప్నములను అనుసరించినచో అల్లాహ్ వున్నాడని దైవ అస్తిత్వము, ఉనికిపై నమ్మకము కలుగును. బాహ్య పండితులు ఈ విషయము వల్లనే అల్లాహ్‌ను నమ్ముదురు. లేదా కొందరు తత్వజ్ఞానులు, ఇతర ప్రజలు నిజమైన దర్శనము, సత్యస్వప్నపు సామర్థ్యముల స్థాయి ఆధ్యాత్మికత వరకు చేరిన వారు ఈ కారణముతోనే అల్లాహ్‌ను విశ్వసింతురు. ఇవన్ని వున్నను దైవ సామీప్యము నుండి వారు దూరమున్నారు. ఇట్లనిరి.) "...దూరము నుండి అగ్ని పొగను చూడును. కాని అగ్ని జ్యోతిని చూడక కేవలము పొగను చూచి

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*




సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

**SABIR BURQA HOUSE**

ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కోరియర్ ద్వారా కూడా పంపబడును

CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN

CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

అగ్ని ఉనికిని నమ్మిన వ్యక్తి వలె వారి ఉదాహరణ గలదు." (హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 14)

సామీప్యపు దశలను మరింత వివరించుచు వారిట్లనిరి.

"సామీప్యపు దశలు, ఏకేశ్వరుని సంబంధపు స్థానములు వివిధములైనవి. ...." (అల్లాహ్‌ను కలిసేందుకు సామీప్యపు, బంధపు స్థానములు వేర్వేరు గలవు) "....కనుక ఒక వ్యక్తి అల్లాహ్ సమీపుడైనను అల్లాహ్ సామీప్యము, ప్రేమలో చాలా అధిక స్థానము గల వ్యక్తితో పోటీ పడినప్పుడు అల్లాహ్ సామీప్యపు అల్ప స్థానము గల వ్యక్తి నాశనమై అవిశ్వాసముపై మరణించును. మూసాకు పోటీగా బలఅమ్ బావూర్ సంఘటన ఇటులనే సంభవించెను....." (చశ్మయె మారిఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 349) ఇటువంటి సామీప్యపు స్థానము అందరి కంటే గొప్ప స్థాయిలో ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు స్వంతము. మరల ఈ కాలములో వారి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ విధేయత, అనుసరణ వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ ఈ స్థానము అందించినట్లు మనము చూడగలము. నేటి కాలములో ఇప్పుడు వారి అలైహిస్సలాం తో విడిపోయి ఈ సామీప్యమును అన్వేషించు వాని ఫలితము కూడ బల్అమ్ మాదిరిగానే అగును.

పవిత్ర ఖురాన్ అనుసరణతోనే అల్లాహ్ సామీప్యము కలుగునని మరల వారనిరి. ఇటువంటి సామీప్యము పొందు వాని కొరకు అల్లాహ్ చిహ్నములను బహిర్గతము చేయును. కేవలం నోటి మాటలే వుండవు.

ఇట్లనిరి. "....పవిత్ర ఖురాన్ నిజమైన అనుచరున్ని ఎదురించిన వ్యక్తికి అల్లాహ్ అద్భుతమైన చిహ్నములతో తాను తన వాక్యము అనుచరుని పక్షాన వున్నానని స్పష్టము చేయును. లేఖ్రామ్ పై ఇటులనే స్పష్టము చేసెను. అతని మరణముతో ఇస్లాం సత్యమును అల్లాహ్ నిరూపించెనను స్థితిలో తను మరణించినట్లు అతనికి స్పష్టముగా తెలిసియుండెను. ఈ విధముగా అల్లాహ్ తన సజీవ సాక్ష్యాలతో పవిత్ర ఖురాన్ అనుచరున్ని లాగి లాగి సామీప్యపు ఉన్నత శిఖరాల వద్దకు చేర్చును."

(చశ్మయె మారిఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 309).

మరల వారిట్లనిరి.

"ప్రతి విషయములో లాభముండునను అంశమును గట్టిగా గుర్తుంచుకోవలెను. ప్రపంచములో చూడుము. గొప్ప మొక్కలు మొదలుకొని కీటకములు, ఎలుకల వరకు ప్రతి వస్తువు మానవుని ప్రయోజనము, లబ్ది కొరకు గలదు. భూమి లేదా ఆకాశమునకు చెందిన ఈ వస్తువులన్ని అల్లాహ్ లక్షణములకు ప్రతి రూపము, సూచనలుగా గలవు. లక్షణములలోనే మొత్తం ప్రయోజనమున్నప్పుడు అసలు అస్తిత్వములో ఎంత వరకు లాభము, ప్రయోజనముండునో చెప్పుము. ఈ వస్తువుల నుండి కలిగే నష్టము తన తప్పిదము, అనాలోచితము వలనే అని గుర్తుంచుకోవలెను. ఈ వస్తువుల ఉనికిలోనే నష్టము కలిగించే విషయము గలదని కాదు...." (అనగా ఈ వస్తువులలో నష్టము తప్ప మరేమి లేదు). "...కాదు తన తప్పు, తప్పిదము వలన...." (అనగా ఏదైనా వస్తువుతో నష్టము కలిగినచో మానవునికి నష్టము కలుగును) "... ఇటులనే మనము అల్లాహ్ కొన్ని లక్షణములు తెలియనందున బాధ, ఇబ్బందులలో పడుదుము. కాని అల్లాహ్ మాత్రం పూర్తిగా కరుణ, దయ గల వాడు. మనము ప్రపంచములో స్వహస్తాలతో, తప్పుగా అర్థము చేసుకొని, అల్ప విద్య బాధలలో పడుదుమను విషయ రహస్యమిదే..." పూర్తిగా మనము ఏదేని విషయమును అర్థము చేసుకోలేము. లేదా మనకు తెలిసియుండదు. అందు వల్లనే బాధలు, కష్టములలో పడుదుము) ఇట్లనిరి. "...కనుక ఈ లక్షణముతో కూడిన నేత్ర తెరతోనే మనము దయాళువు, కరుణామయుడు, హద్దులు దాటి, ఊహకందని రీతిలో లాభము కలిగించే ఉనికిగా అల్లాహ్‌ను పొందుదుము. అతనికి ఎక్కువ సమీపము, చేరువైన వాడే ఆ లాభముల నుండి అధిక లాభము పొందును. అల్లాహ్ సామీప్యములో చోటు పొందిన నిష్టాపరులైన వారికే ఈ స్థానము లభించును. నిష్టాపరుడు అల్లాహ్‌కు సమీపమైన కొద్ది ఒక మార్గదర్శన కాంతి అతనికి లభించును. అది అతని జ్ఞానము, వివేకములో ప్రత్యేకమైన ప్రకాశమును కలిగించును. దూరమైన కొద్ది వినాశనకర అంధకారము అతని హృదయము, మెదడును వశపరచుకొనును. తుదకు صُمٌّ بُكْمٌ عُمْيٌ فَهُمْ لَا يَرْجِعُوْنَ (అల్‌బఖరహ్: 19) నకు ప్రతి రూపమై అవమానము, అవహేళనకు గురగును. దీనికెదురుగా జ్యోతి, కాంతిని పొందిన వ్యక్తి అత్యుత్తమ సుఖము, గౌరవము పొందును. వైభవోపేతుడైన అల్లాహ్ స్వయముగా ఇట్లు నుడివెను. يٰۤاَيَّتُهَا النَّفْسُ الْمُطْمَئِنَّةُ ارْجِعِىْۤ اِلٰى رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً (అల్‌ఫజ్ర్: 28,29) ..." (అనగా ఓ సంతృప్తి పొందిన ఆత్మా! సంతోషించుచు, సంతోషమును పొందుచు తమ ప్రభువు వైపు తిరిగిపొమ్ము.) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన భావమేమనగా "...ఓ సంతృప్తి పొందిన ఆత్మా! ఈ సంతృప్తి అల్లాహ్‌తో పొందెను." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 69, ఎడీషన్ 2003, ముద్రణ రబ్వా)

దీనిని వారు ఈ విధంగా కూడ వివరించిరి. కొందరు ప్రభుత్వము నుండి ఏదో పొంది సంతృప్తి చెందుదురు. కొందరి సంతృప్తికి కారణము వారి సంతానము, బంధువులు, ఇరుగు పొరుగు వారు కూడ అగుదురు. కాని ఇదంతయు నిజమైన సంతృప్తిని అందించలేదు. దాహము వ్యాధి గల రోగి వలె వీరు ప్రజల నుండి ఎంత వరకు సంతృప్తి పొందుచుందురో అంతే వీరి దాహము పెరిగిపోవు చుండును. సంతృప్తి కలగదు. తుదకు మానవున్ని ఈ వ్యాధి అంతము చేయును. కాని ఏ దాసునికి అల్లాహ్ ఈ సామీప్యము కలుగునో అతని అంతులేని ధనము కూడ అల్లాహ్ కెదురుగా సమానముగా వుండదని అల్లాహ్ తెలిపెను. ప్రపంచము అతని ఉద్దేశము కాదు. అల్లాహ్ ఉనికిలో గల వాస్తవ సుఖమును అతడు అన్వేషించును.

మరల వారిట్లనిరి.

"మానవునికి సంపూర్ణ సుఖము అల్లాహ్ సామీప్యము, ప్రేమలో గలదని అల్లాహ్ తెలిపెను. అతన్ని వీడి ప్రపంచము వైపు ఆకర్షితుడైనచో ఇది నరక జీవితము. ఒక్క సారి ధనము, సామాగ్రి, ప్రపంచపు సంబంధములను వదిలి మరణించునప్పుడు సరే కాని ఈ నరక జీవితమును తుదకు ప్రతి వ్యక్తి తెలుసుకొనును."

(లెక్చర్ లాహోర్, రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 158)

ఈ ప్రపంచము నరకము లాంటిదని ఏదో ఒక సమయమున, ఎక్కడో ఒక చోట తెలిసిపోవును. మరణించేటప్పుడైనను మానవునికి ఈ విషయము తెలియును కాబోలు. మరల ఇట్లనిరి.

"ఉన్నత స్థాయి ఆనందము అల్లాహ్‌లోనే గలదు. అది తప్ప మరో ఆనందము లేదు. దాగివున్న దానిని జన్నత్ అందురు". (అనగా దాగి వున్న వస్తువును జన్నత్ అందురు). ".....శుభములతో కప్పివున్నందున స్వర్గమును జన్నత్ అందురు. నిజమైన స్వర్గము అల్లాహ్‌యే. అయోమయమనేది అల్లాహ్‌కు వర్తించని విషయము . అందుకే స్వర్గపు అతి గొప్ప శుభములలో رِضْوَانٌ مِّنَ اللّٰهِ اَكْبَرُ (అత్తౌబహ్: 72) ను వుంచబడెను. మానవుడు ఏదో ఒక రకంగా ఏదో ఒక దు:ఖము, అయోమయానికి గురగును. కాని దైవ సామీప్యము పొందిన కొద్ది, تَخَلَّقُوْا بِاَخْلَاقِ اللّٰهِ నకు ప్రతిరూపమున కొద్ది సు:ఖము, విశ్రాంతి పొందును. ఎంత వరకు దైవ సామీప్యము పొందునో అంత వరకు తప్పక అల్లాహ్ శుభములలో భాగము పొందును. ఈ విషయమునే **రఫఅ** అను పదము సూచించును."

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 396, ఎడీషన్ 2003 ముద్రణ రబ్వా)

అల్లాహ్ సామీప్యమును పొందుటకు కృషి చేయువారి అంతము గురించి వారిట్లనిరి.

"అల్లాహ్ ముందు తన ఉనికిని పెట్టినవాడు, తన జీవితమును అతని మార్గములో అర్పించిన వాడు పుణ్యము చేయుటలో చురుకుగా వున్నవాడు అల్లాహ్ సామీప్యపు చెలిమ నుండి ఫలితము పొందును. వారికి ఎట్టి భయము కాని దు:ఖము కాని వుండదు. అనగా తన పూర్తి శక్తులను అల్లాహ్ మార్గములో వినియోగించిన,





కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే తన మాట, కార్యమును, కదలిక, ఆగుట అనగా పూర్తి జీవితమును వినియోగించినచో, వాస్తవ పుణ్యము చేయుటలో క్రియాశీలకం అయినప్పుడు అల్లాహ్ అతనికి తన వద్ద నుండి ఫలితమివ్వును. భయము, దు:ఖము నుండి మోక్షము కలిగించును." (సిరాజుద్దీన్ ఈసాయికె చార్ సవాలౌన్ కె జవాబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 12 పుట 344)

దైవ సామీప్యమునకు కారణమైన దుఆ గురించి వారిట్లనిరి.

"విశ్వాసి కూర్చొని వున్న తియ్యని చెలిమ లాంటిది దుఆ. ఆ చెలిమ నుండి తను కోరినప్పుడల్లా తన దాహమును తీర్చుకొనవచ్చును. నీరు లేనిదే ఒక చేప జీవించనట్లు, విశ్వాసి నీరు దుఆ, అది లేనిదే అతడు జీవించలేడు. ఈ దుఆకు సరైన సందర్భము నమాజ్. (అనగా దుఆకు సరైన సమయము నమాజ్. వాస్తవముగా ఇదే సరైన దుఆను నేర్పును.) ఇట్లనిరి ".....విశ్వాసికి ఇందులోనే సంతృప్తి, ఆనందము లభించును...." (విశ్వాసికి నమాజ్‌లో విశ్రాంతి, ఆనందము కలుగును.) "దుష్టునికి ఒక దుష్టత్వములో ఎంత అధిక స్థాయి ఆనందము లభించునో అది విశ్వాసికి నమాజ్‌లో లభించు సంతృప్తి, ఆనందమునకు ఎదురుగా అల్పమైనది. దుఆలో లభించు అతిపెద్దది అల్లాహ్ సామీప్యము. మానవుడు దుఆతోనే అల్లాహ్ సమీపమునకు చేరును, అతన్ని తన వైపు ఆకర్షించును".

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 45, ఎడీషన్ 2003 ముద్రణ రబ్వా)

కావున అల్లాహ్ సామీప్యము పొందుటకు నమాజు హక్కును నిర్వర్తించుట కూడ తప్పనిసరి. క్రమం తప్పకుండా నిర్వహించినప్పుడు దాని హక్కు చెల్లించినట్లగును. అల్లాహ్ ఆదేశించినట్లు చేయవలెను.

నమాజుల, దుఆల నాణ్యత వైపు దృష్టి సారించవలెనని తెలుపుచు వారింకా ఇట్లనిరి.

"అల్లాహ్ సామీప్యము పొందుటకు ఒక బాధ మానవుని హృదయములో వుండవలెను. అందు వలన అతడు అతని దృష్ఠిలో ఒక విలువగల వస్తువగును. ఈ బాధ అతని హృదయములో లేనిచో, కేవలము ప్రపంచము, దానిలోని సామాగ్రి పట్లనే అతనికి బాధ వున్నచో కొంత వెసులుబాటు పొంది తుదకు నాశనమగును. అల్లాహ్ సహనశీలుడైనందున అతడు వెసులుబాటు ఇచ్చును. కాని అతని సహనత్వముతో ఎవడైనా స్వయముగా ప్రయోజనము పొందనిచో అతన్ని అతడేమి చేయును. అతనితో ఎంతో కొంత సంబంధమేర్పరచు కుంటేనే మానవునికి మేలు. సర్వ ప్రార్థనలకు మూలము హృదయము. ప్రార్థన చేయుచున్నప్పుడు హృదయము అల్లాహ్ వైపు దృష్టిసారించనప్పుడు ఆ ప్రార్థన దేనికి పనికి వచ్చును. అందుకే హృదయము సంపూర్ణముగా అతని వైపు దృష్టిసారించుట తప్పనిసరి....." (హృదయము పూర్తిగా అల్లాహ్ వైపు దృష్టి సారించుట ఆవశ్యము). ".....ఇప్పుడు చూసినచో వేలాది మస్జిదులు గలవు. వాటిలో సంప్రదాయబద్దంగా అయ్యే ప్రార్థన తప్ప మరేమి గలదు ? ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం కాలములో ఇటులనే సంప్రదాయబద్ధము, అలవాటుగా యూదులు ప్రార్థన చేసేవారు. ప్రార్థనకు మూలమైన హృదయ దృష్టి అసలు వుండేదేకాదు. అందుకే అల్లాహ్ వారిని శపించెను. కావున ఇప్పుడు కూడ హృదయ పవిత్రత పట్ల ఆలోచించక కేవలం ఆచారము, అలవాటుగా వందలాది సాష్టాంగములు చేయుచున్న ప్రజలకు ఎట్టి ప్రయోజనము కలుగదు. హృదయ పవిత్రతతోనే కర్మల తోట సస్యశామలమగును. అందుకే అల్లాహ్ ఇట్లు నుడివెను. قَدۡ اَفۡلَحَ مَنۡ زَکّٰهَا وَقَدۡ خَابَ مَنۡ دَسّٰهَا (అష్షమ్స్ : 10,11) అనగా దానిని (పాప మార్గము నుండి తప్పించుకొను మార్గమును) పెంపొందించిన వాడు నిశ్చయముగా జయము పొందును. దానిని మట్టిలో పాతి పెట్టిన వాడు అపజయము నొందును. అల్లాహ్ వైపు వచ్చుటకు అనేక అవరోధములు గలవను విషయమును మేము నిరాకరించడం లేదు. ఇవి లేనిచో నేడు భూమండలం పైన ఒక హిందు లేదా క్రైస్తవుడు వుండేవాడు కాదు. అందరు ముస్లిములుగానే కనిపించేవారు. కాని ఆ అవరోధములను తొలగించుట కూడ అల్లాహ్ కార్యమే. అతడు అనుగ్రహించితేనే మంచి చెడులో వ్యత్యాసమును మానవుడు గుర్తించగలడు. తుదకు తేలిన విషయమేమనగా మానవుడు అతని వైపు దృష్టిసారించితేనే శక్తి, సామర్థ్యము కలుగును".

(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 222,223, ఎడీషన్ 2003, ముద్రణ రబ్వా)

దైవ సామీప్యము పొందుటకు పశ్చత్తాపము వైపు దృష్టి సారించవలెనని తెలుపుచు వారిట్లనిరి. "పాపము ఒక విషమని గుర్తుంచుకొనుము. దానిని తినినచో మానవుడు హతమగును. హతమవడమే కాక అల్లాహ్ సామీప్యమును పొందు అర్హతను కోల్పోవును. ఈ శుభమును పొందుటకు అనర్హుడగును. ఎంతెంత వరకు పాపములలో మునిగిపోవునో అంతంత వరకు అల్లాహ్‌తో దూరమగును. అల్లాహ్ సామీప్యములో పొందు జ్యోతి, కాంతి నుండి దూరమగుచుపోవును. అంధకారములో పడి నలు వైపుల నుండి కష్టములు, ఆపదలలో ఇరుక్కుపోవును. తుదకు అందరికంటే పెద్ద శత్రువు షైతాన్ కూడ అతన్ని ఆవహించి, అతన్ని నాశనము చేయును. కాని ఈ భయంకర ఫలితము నుండి తప్పించుకొనుటకు కూడ అల్లాహ్ ఒక ఉపాయమును సూచించెను. మానవుడు దీనితో లబ్ధి చెందినచో అతడు ఆ వినాశకర గోతి నుండి తప్పించుకొనును. మరల అల్లాహ్ సామీప్యమును పొందవచ్చును. ఆ ఉపాయమేమిటి ? అల్లాహ్ వైపు దృష్టి సారించుట లేదా నిజమైన పశ్చత్తాపము." (ఈ నిజమైన పశ్చత్తాపమే ఆ ఉపాయము). ఇట్లనిరి. ".....అల్లాహ్ నామము తవ్వాబ్ గలదు.. అతడు కూడ ఆర్తత్రాణ పరాయనుడు. అందుకే కూడ పరాయణము చేయును. అసలు విషయమేమనగా మానవుడు పాపము చేయునప్పుడు అల్లాహ్‌తో దూరమగును. అల్లాహ్ కూడ అతని నుండి దూరమగును...." (పాపము చేసిన కొద్ది అల్లాహ్ నుండి దూరమగును. అల్లాహ్ కూడ అతని నుండి దూరమగును) "....కాని మానవుడు తిరిగి వచ్చినప్పుడు అనగా తన పాపములపై పశ్చత్తాపపడి అల్లాహ్ వైపు వచ్చినచో కరుణామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ దయ, కరుణ కూడ ఉద్రేకము పొంది తన దాసుని వైపు దృష్టి సారించును. అందుకే అతని పేరు ....." (అల్లాహ్ నామము) తవ్వాబ్ ....." (అతడు కూడ దాసుని పశ్చత్తాపమును ఆమోదించుచు వచ్చినందున అతని పేరు ఆర్తత్రాణ పరాయణుడు గలదు) కనుక మానవుడు తన పోషకుని వైపు దృష్టి సారించవలెను తద్వారా అతడు కూడ కరుణతో దృష్టి సారించును."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 141, 142, ఎడీషన్ 2003, ముద్రణ రబ్వా)

మరల ఇట్లనిరి. "వాస్తవముగా అల్లాహ్ ద్వారా ఆది నుండి నియమితమైన మోక్షపు పద్ధతినే ఇస్లాం సూచించును. అదేమనగా స్వచ్ఛమైన విశ్వాసము, పవిత్ర కర్మలతో అతని ప్రీతిలో లీనమై అతని సామీప్య గృహమును అన్వేషించవలెను. అతని సామీప్యము, అతని ప్రీతి పొందుటకు కృషి చేయవలెను. ఎందుకనగా సర్వ శిక్షలు అల్లాహ్ నుండి దూరముగుట, కోపములోనే గలవు. కావున నిజమైన పశ్చత్తాపము, స్వచ్ఛమైన పద్ధతిని అవలంభించి, నిజమైన విధేయతను పొంది, నిజమైన దైవ ఏకత్వమును స్వీకరించి అల్లాహ్‌కు సమీపములో చేరి అతని ప్రీతిని పొందినప్పుడు ఆ శిక్షల నుండి దూరము చేయబడును."

(సత్ బచన్, రూహాని ఖజాయిన్ సంపుటి 10. పుట 275)

అల్లాహ్ సామీప్యము పొందుటకు సాధారణముగా సత్కర్మలు చేయుట గురించి శ్రద్ధ వహించవలెనని మరల వారిట్లనిరి. "సత్కర్మ ఎంతో పెద్ద అనుగ్రహము. సత్కర్మతో దేవుడు సంతృప్తి చెందును. ఏకేశ్వరుని సామీప్యము లభించును. మద్యపు తుది చుక్కలో మత్తు వున్నట్లే సత్కర్మ శుభములు దాని అంతములో దాగి వుండును. తుది వరకు చేరి, సత్కర్మను ఉత్తమ స్థితికి చేర్చు వ్యక్తి ఈ శుభములతో ప్రయోజనము పొందును. కాని మధ్యలోనే సత్కర్మను వదిలి, నిర్ణీత ఉత్తమ స్థితి వరకు చేర్చని వాడు ఈ శుభములను పొందలేడు. అల్లాహ్ సామీప్యము పొందుటలోనే మానవునికి ధనము, శుభము గలదు. అల్లాహ్ సామీప్యుడైనప్పుడు వేలాది శుభములు అతనిపై పడును. భూమి నుండి కూడ ఆకాశము నుండి కూడ అతనిపై శుభములు పడును. ఖురైషీలు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతము చేయుటకు ఎంత కృషి చేసిరి. వారొక జాతిగా యుండగా ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా నుండిరి. కాని ఎవరు సఫలమైరి, ఎవరు విఫలమైనారో చూడుము ! సహాయము, బలపర్చుటయే దైవ సమీపుల గొప్ప చిహ్నాము."

సామీప్యము పొందు ప్రమాణము వైపు మన శ్రద్ధను మరల్చుచు వారిట్లనిరి. "సత్కర్మ చాలా గొప్ప విషయము. సత్కర్మతో కరుణామయుడైన అల్లాహ్ సంతోషించును. ఏకేశ్వరుడైన అల్లాహ్ సామీప్యము కలుగును....." (అల్లాహ్ సామీప్యము కలుగును) ".....మద్యపు తుది చుక్కలో మత్తు వుండునట్లే సత్కర్మల శుభములు దాని అంతములో వుండును. తుది వరకు చేరు వ్యక్తి, సత్కర్మను సంపూర్ణ దశకు చేర్చిన వాడే ఈ శుభములతో ప్రయోజనము పొందును. కాని మధ్యలో నుండి సత్కర్మను వదిలినవాడు, దానిని ఉత్తమ దశకు చేర్చని వాడు ఈ శుభముల నుండి దూరముండును." (మక్తూబాతె అహ్మద్ సంపుటి 1 పుట 600- మీర్ అబ్బాస్ అలి గారి పేరిట గల 45వ నంబరు ఉత్తరము)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 08 SEP 2022 Issue No. 36.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఇట్లనిరి."నాకు తెలిసినదేమనగా విశ్వాసుడు పవిత్రము చేయబడును. అతనిలో దేవదూతల రంగు వచ్చును. అల్లాహ్ సన్నిహితము పెరిగిన కొద్ది అతడు అల్లాహ్ వాక్యమును వినును. దానితో సంతృప్తి పొందును. ఈ స్థానము ఎవరికి లభించినదో మీలో ప్రతి ఒక్కరు ఆలోచించుకొనుము. మీరు తౌడు, పొట్టుతోటే సంతృప్తి పడిరి. వాస్తవానికి ఇది శూన్యమైనది. అల్లాహ్ అసలు ఫలమును కోరును. బయటి నుండి ఇస్లాంపై జరుగుచున్న దాడులను నిరోధించుట నా పని అయినట్లే నిజమైన ఇస్లాం, దాని మూలమును ముస్లిములలో పుట్టించుట కూడ నా కార్యమే."

(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 565, ఎడీషన్ 2003 ముద్రణ రబ్వా)

వారిట్లనిరి. "అల్లాహ్ సాన్నిహిత్యము లభించుటలోనే మానవుని గౌరవము గలదు. ఇదే అన్నిటి కంటే పెద్ద ధనము, శుభము. అతడు అల్లాహ్ సన్నిహితుడైనప్పుడు వేలాది శుభములను అల్లాహ్ అతనిపై కురిపించును. భూమ్యాకాశముల నుండి శుభములు కురియును. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతము చేయుటకు ఖురైషీలు ఎంత ప్రయత్నించిరి. వారొక జాతిగా వుండగా ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా యుండిరి. కాని ఎవరు సఫలమైనారో, ఎవరు విఫలమైనారో గమనించగలరు. అల్లాహ్ సన్నిహితుల గొప్ప చిహ్నము సహాయము, బలపర్చుటయే."

(మల్ఫూజాత్ సంపుటి 5 పుట 106, ఎడీషన్ 2003 ముద్రణ రబ్వా)

సాన్నిహిత్యము పొందు ప్రమాణము గురించి మన శ్రద్ధను మరల్చుచు వారిట్లనిరి. "దైవ శాపముతో అధికాధికముగా భయపడుము. అతడు పవిత్రుడు, అభిమానము గల వాడు. దుష్టుడు అతని సాన్నిహిత్యము పొందలేడు. క్రూరుడు అతని సాన్నిహిత్యము పొందలేడు. అవినీతిపరుడు అతని సాన్నిహిత్యము పొందలేడు. అతని నామము కొరకు అభిమానము లేని ప్రతి వ్యక్తి అతని సామీప్యము పొందలేడు. ప్రపంచముపై శునకములు, చీమలు, గ్రద్దల వలె పడువారు ప్రపంచముతోనే సుఖము పొందియున్నారు. వారు అతని సామీప్యము పొందలేరు. ప్రతి అపవిత్ర నేత్రము అతని నుండి దూరమున గలదు. ప్రతి అపవిత్ర హృదయమునకు అతని గురించి అవగాహన లేదు. అతని కొరకు అగ్నిలో వున్నవాడు అగ్ని నుండి మోక్షము పొందును. అతని కొరకు ఏడ్చు వాడు హాస్యించును. అతని కొరకు ప్రపంచమును వీడిన వానికి అది లభించును. మీరు సహృదయము, పూర్తి స్వచ్ఛత, ఉత్సాహ పాదముతో దైవ మిత్రులగుము! అతడు కూడ మీ మిత్రుడగును. ఆకాశముపై మీరు కరుణించబడుటకు మీ క్రింది వారి, మీ భార్యల, మీ సోదరులపై మీరు కరుణించుము. అతడు మీ వాడగుటకు మీరు వాస్తవముగా అతనివారగుము."

(కష్తి నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13)

అల్లాహ్ తమ సమీపుల కొరకు ఎట్లు అభిమానమును వ్యక్తపరచునో, వ్యతిరేకులను ఎట్లు అంతము చేయునో వారిట్లు నుడివిరి. దీనిని వారిట్లనిరి. అల్లాహ్ సాన్నిహిత్యము పొందినప్పుడు అల్లాహ్ అతని కొరకు ఏ విధముగా అభిమానమును చూపునో వారిట్లు ఉపదేశించిరి.

"అవమానము, బాధాకర విషయము చివరి దశకు చేరినప్పుడు, అల్లాహ్ దృష్టిలో గల పరీక్ష జరిగినప్పుడు అల్లాహ్ అభిమానము తన మిత్రుల కొరకు ఉద్రేకము చెందును. అల్లాహ్ వారిని చూచి వారిని బాధితులుగా పొందును. వారు దౌర్జన్యము చేయబడిరి, దూషించబడిరి, అనవసరముగా అవిశ్వాసులనబడిరి, క్రూరులచే హింసించబడిరని అల్లాహ్ చూడును. తన పద్ధతి పూర్తి చేయుటకు, తన కరుణ చూపుటకు, తన పుణ్య దాసులకు సహాయము చేయుటకు అతడు నిలుచును. సంపూర్ణముగా అల్లాహ్ వైపు దృష్టి సారించి, ఉదయం సాయంత్రం అతని ఆస్థానములో ఏడ్చవలెనని వారి మనసులో ఆలోచన పుట్టించును. ఈ విధముగనే అతని పద్ధతి తన సమీపుల కొరకు కొనసాగుతుంది. అంతిమముగా ధనము, సహాయము వారికి లభించును. అల్లాహ్ వారి శత్రువులను పులుల, చిరుతల ఆహారముగా చేయును (పులుల, చిరుతల ఆహారముగా చేయును) "....ఈ విధముగనే విశ్వసనీయత గల వారి కొరకు అల్లాహ్ పద్ధతి కొనసాగుతుంది. వారు వృథా చేయబడరు, శుభము అందించబడుదురు, అవమానించబడరు. గౌరవము వారికందించబడును."

(హుజ్జతుల్లాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 12 పుట 198)

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాంతో కూడ నిస్సందేహముగా అల్లాహ్ ఇటులనే వ్యవహరించినట్లు మనము చూచితిమి. శత్రువులను అతడు నీచముగా అవమానించెను. ఒక్క సారి, రెండు సార్లు కాదు అనేక సార్లు, వివిధ ప్రాంతములలో, దేశములలో అహ్మదియ్య శత్రువుల అవమానము, నీచమును మనము చూచితిమి. కనుక నేడు కూడ మనము ఈ దృశ్యాలను చూస్తూనే వున్నాము. అహ్మదియ్య వ్యతిరేకులపై ఇన్షాఅల్లాహ్! తప్పక అల్లాహ్ కొరడా ఝులిపించునని నేను సంస్థ సభ్యులకు, ప్రత్యేకముగా పాకిస్తాన్ అహ్మదీయులకు తెలుపుచున్నాను. చిన్న స్థాయిలో దీని దృశ్యాలను మనము చూచుచునే వున్నాము. కాని ఈ దృశ్యాలను పెద్ద స్థాయిలో చూడాలంటే పాకిస్తాన్‌లో నివసించు ప్రతి అహ్మది, పాకిస్తాన్‌తో సంబంధమున్న ప్రతి అహ్మది అల్లాహ్ సామీప్యము, బంధములో మరింత ముందుకు వెళ్ళవలసిన అవసరమున్నది. ప్రపంచమును వెనుకకు నెట్టి అల్లాహ్ సామీప్యములో ముందుకు వెళ్ళుము. ఈ దృశ్యాలను తొందరగా చూచుటకు మనము ముందుకు వెళ్ళే ప్రయత్నము చేయవలెను. ప్రపంచములో షైతాన్ పాలన అంతమగుటకు, అల్లాహ్ సమీపుల పాలన ఏర్పడుటకు ప్రపంచ అహ్మదీయులు కూడ సాధారణముగా ఇటువైపు శ్రద్ధ వహించవలసి వున్నది. ఈ దుఆలు చేయు అనుగ్రహము అల్లాహ్ మనకు కల్గించుగాక! అల్లాహ్ సమీపులలో చేరు అనుగ్రహము మనకు కల్పించుగాక! (ఆమీన్) ✪✪✪

**(గత సంచిక తరువాత)**

జర్మనిలో కూడ మేము ప్రతి సంవత్సరం 4 నుండి 5 మస్జిద్‌ల వరకు ప్రారంభోత్సవం చేస్తుంటాము. నేను అక్కడి కూడ వెళ్ళుతుంటాను. వెళ్లవలసిన చోట్లకు వెళ్ళుతుంటాను. అలా అక్కడి స్థానిక అహ్మదీయులను కూడ కలుసుకునే అవకాశం లభిస్తుంది. వారిని ప్రోత్సహించినట్లు అవుతుంది. వారికి వారి జమాఅత్ ఇమాం పట్ల ఒక పటిష్ట అనుబంధం ఏర్పడుతుంది. ఫలితముగా వారికి వారి ఆధ్యాత్మికలో వృద్ధి చెందు అవకాశం లభిస్తుంది.

ఆ తరువాత యూరో టైమ్స్ బెల్జియంకు చెందిన ప్రతినిధి ముహమ్మద్ జీషాన్ గారు ఈ విధముగా ప్రశ్నించెను. ప్రస్తుత రోజులలో రాజకీయవేత్తలు, శాస్త్రవేత్తలు పర్యావరణ మార్పులను గూర్చి హెచ్చరించుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో మీ అభిప్రాయమేమిటి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు: ప్రస్తుతం నెలకొంటున్న పరిస్థితుల దృష్ట్యా చూసినచో ప్రపంచములో పెరుగుతున్న జనాభ రీత్య అన్నిచోట్ల నిర్మాణ రంగ పనులు చేపట్టుతున్నారు. ప్రజలు నివాసముండాలి. అందుకోసమే చెట్లను నరికి వేయుచున్నారు. అడవులను కనుమరుగు చేస్తున్నారు. మొక్కల పెంపు కార్యక్రమము చేపట్టడం లేదు. ప్రత్యేకించి అభివృద్ధి చెందుతున్న దేశాలలో. వీటికి తోడుగా ఫ్యాక్టరీలు వదులుతున్న వాయి కాలుష్యం వలన కార్బాన్ డైయాక్సడ్ అధికమవుతున్నది. ఫలితముగా పరిసరాలన్ని ప్రభావిత మవుచున్నాయి. మరల నేను తెల్పినట్లుగా యుద్ధాల వలన కూడ ప్రభావిత మవుచున్నాయి. అనేక మంది విశ్లేషకులు ఈ విషయాలను వెల్లడిస్తున్నారు. మధ్య ఆసియా దేశాలలో నెలకొన్న యుద్ధాల వలన వాతవరణంలో కాలుష్యంతో పాటు ఎండ తీవ్రత కూడ పెరిగిపోతుంది. కావున ఇవన్నియు వాతవరణ లేదా పర్యావరణ మార్పులకు కారణాలు. నా దృష్టిలో కూడ ఇది కూడ ఒక కారణమే. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు. కావున మనం మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికముగా చేపట్టాలి. ఆపై కాలుష్యాన్ని తగ్గించుటకు కూడ ప్రయత్నించాలి. నేటి కాలంలో ఉపయోగించే ఆయుధాలు కూడ కాలుష్యానికి ఒక కారణం. వీటితో పాటు ఫ్యాక్టరీలు కూడ మరొక కారణం.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz